Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

శనివారం, అక్టోబర్ 19, 2024 | సంపుటి - 20 | సంచిక 25 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.







## 20న వారణాసిలో ప్రధాని పర్యటన

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

వారణాసి : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 20న తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించనున్నారు. సుమారు ఆరు గంటలపాటు కాశీలోనే బస చేయనున్నారు. ఉత్తరాదిన పెద్ద పండుగగా జరుపుకునే దీపావళి పర్వదినానికి కొద్ది రోజుల ముందే వారణాసితో సహా దేశవ్యాప్తంగా 2లో

# సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం

### కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం

### ప్రత్యేక యాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు



సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే అంటే సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన లబ సేన' కేసుపై జరిగింది.

న్యూఢిల్లీ : మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదే నంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. మిగతా 2లో

## యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్

### సింగిల్ బెంచ్ తీర్పును సమర్ధించిన డివిజన్ బెంచ్

### వాయిదా కోరుతూ వేసిన పిటిషన్ల డిస్మిస్

### సుప్రీంను ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు



హైదరాబాద్ : తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష రాసే అభ్యర్థులకు రాష్ట్ర హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది . గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరీక్షలు వాయిదా వేయాలన్న గ్రూప్ – 1 అభ్యర్థుల రిట్ అప్పీల్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. దీంతో ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గ్రూప్ – 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్షాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 31,383 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఆంక్షలు అధికారులు విధించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఐదుగురికన్నా ఎక్కువ మంది గుమికూడరాదని హెచ్చరించారు. ఇదిలాఉంటే.. తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మిగతా 2లో

## గ్రూప్-4 ఉద్యోగ అభ్యర్థులు ఆందోళన

### అన్ లివింగ్ ఆప్షన్ ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్ : గాంధీ భవన్ వద్ద గ్రూప్ -4 ఉద్యోగ అభ్యర్థులు శుక్రవారం ఉదయం ఆందోళనకు దిగారు. కొందరు గ్రూప్ -2, గ్రూప్ -1 మెయిన్‌కు ఎంపిక అయిన వారిని గ్రూప్ 4 నుంచి వెంటనే అన్ లివింగ్ చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద పోస్ట్‌లలో ఉన్న వారు అన్ లివింగ్ ఆప్షన్ ఇవ్వాలన్నారు. వారి పోస్ట్‌లు వచ్చి వెల్లిన తర్వాత బ్యాక్ లాగ్‌లుగా ఉంచవద్దని.. 2లో

## జానీ మాస్టార్ మంచి వాడు

### అతను ఎలాంటి తప్పు చేయడు

### అనీ మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు



2లో

## పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం

### మూసీ చుట్టూ ముఖ్యమంత్రి ప్రదక్షిణం

### ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్ : తెలంగాణ అభివృద్ధి, పాలన చేతకాకే కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మూసీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పాలన చేతకాకే పనికిమా లిన మాటలు, పాగల్ పనులు చేస్తున్నారని ధ్వజ మెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. 2లో

# రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు

### మైత్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త

### కేంద్రమంత్రి బండి సంజయ్ సచలన వ్యాఖ్యలు



కరీంనగర్ : సిఎం రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు..మైత్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త పడాలి..అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను పదవి నుంచి దింపేందుకు కాంగ్రెస్‌లోని కొందరు మంత్రులు ప్రయత్నిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం పీఠం నుంచి దించాలని కాంగ్రెస్ మంత్రులు చూస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. గోతికాడ నక్కలా రేవంత్‌ను దింపేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయంలో జాగ్రత్త పడకపోతే.. రేవంత్ రెడ్డికు చిక్కులు తప్పవని బండి సంజయ్ అన్నారు. జనంలో రేవంత్‌కు వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే చూస్తున్నారని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణమని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థులు చేసిన తప్పేంటీ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దుర్మార్గంగా, రాక్షసంగా 2లో

## యాదగిరిగుట్టలో భక్తులకు సౌకర్యాలు మెరుగు

### మంత్రి కొండా సురేఖ వెల్లడి



హైదరాబాద్ : యాదగిరిగుట్టలో భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆలయంలో 14చోట్ల మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. 47 చోట్ల టాయిలెట్స్ 2లో

# మూసీ పునరావాస మహిళా సంఘాలకు చేయూత

### రూ.3.44కోట్ల నగదు చెక్కులు పంపిణీ

### వారికి అండగా ఉంటామన్న మంత్రి మంత్రి సీతక్క



హైదరాబాద్ : మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మూసీ పరివాహక ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళేటప్పుడు జరిగే బాధను గుర్తుచేస్తూ, ఇటీవల ఖమ్మం, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరదల వల్ల నష్టపోయాయని, అలాగే మూసీ మురికి నీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ నీటిని త్రాగదగిన స్థాయికి తీసుకు రావడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బాధిత మహిళలకు రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అందులో రూ. 1.40 లక్షలు సబ్సిడీగా ఉంటాయని, మిగిలిన రూ. 60 వేల రూపాయలు మూడు సంవత్సరాల్లో చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. మిగతా 2లో

## మూసీ పై సిఎం రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం

### చర్చకు తాము సిద్దంగా ఉన్నామన్న హరీష్ రావు

### మల్లన్నసాగర్ బాధితులకు మంచి ప్యాకేజీ ఇచ్చామని వెల్లడి



మిగతాది 2లో

## పలు యూనివర్సిటీలకు విసిల నియామకం

### ఓయూ విసిగా ఎం కుమార్

### తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు

### ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్



2లో

## 20న వారణాసిలో ప్రధాని పర్యటన

రూ. 3,254.03 కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టనున్నారు. రూ.380.13 కోట్లతో 15 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, రూ.2,874.17 కోట్లతో రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ సిగ్రా స్పోర్ట్స్ స్టేడియంలో బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచే దేశంలోని 6 విమానాశ్రయాలను అభివృద్ధి చేసే ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. బాగ్‌డోగ్రా (బెంగాల్), దర్భంగా (బీహార్), ఆగ్రా (యూపీ) విమానాశ్రయాల్లో కొత్త సివిల్ ఎన్‌క్లేవ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. వాటి అంచనా వ్యయం రూ.3,041 కోట్లు. ఇది కాకుండా, రేవా ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, మా మహామాయ ఎయిర్‌పోర్ట్ అంబికాపూర్‌లో కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, సర్సావా ఎయిర్‌పోర్ట్‌లో సివిల్ ఎన్‌క్లేవ్ నిర్మాణ ప్రాజెక్టులను ఆయన వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. వీటి కోసం రూ.255.18 కోట్లు ఖర్చు చేయనున్నారు.

## సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం

అయితే భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం

ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు పరిపాలన, అభివృద్ధి చేయడం తెలియక మూసీ మురుగులో కాంగ్రెస్ పార్టీ పొర్లుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ నేతలు తమకు అంటిన మూసీ బురదను అందరికీ అందించాలని చూస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రాజెక్టుతోనే హైదరాబాద్ అభివృద్ధి అవుతుందని చెప్పే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది చాలా ఉంది. మూసీ ప్రాజెక్టుతో సంబంధం లేకుండానే తలసరి ఆదాయంలో (పర్ క్యాపిటా) తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ అయ్యింది. మూసీ ప్రాజెక్టులో రూ.1.50 లక్షల కోట్లు దోచుకోకుండానే జీడీపీ అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానం సాధించింది. బిల్డర్లు, రియల్టర్లను బెదిరించకుండానే ఐటీ ఎగుమతుల్లో బెంగళూరును హైదరాబాద్ దాటేసింది. మీ బడే భాయ్ మోదీ ఐటీఐఆర్ ని రద్దు చేసినా, తెలంగాణకు ఒక్క రూపాయి సహాయం చేయకపోయినా, ఐటీ ఎగుమతుల విషయంలో 2035 నాటికి చేరుకోవాల్సిన టార్గెట్‌ని 11 ఏళ్ల ముందేగానే 2023లో చేర్చిన ఘనత కేసీఆర్ నాయకత్వానిది. దిల్లీకి డబ్బు సంచులు పంపకుండానే తెలంగాణ విత్తన భాండాగారమైంది. దేశంలోనే ధాన్య సిరిగా మారింది. పేదల కంట కన్నీరు లేకుండానే పారిస్, బొగొటా, మెక్సికో సిటీ, మోంటేరియల్‌ను అధిగమించి ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ సిటీ అవార్డును హైదరాబాద్ దక్కించుకుంది. మూసీ నదికి అటు ఇటు అభివృద్ధి, ఆకాశ హర్మ్యాలు కడుతున్నప్పుడు మరి ఫోర్త్ సిటీ ఎందుకు?. మూసీ పక్కన పెట్టుబడి పెట్టేందుకు ఫోర్ బ్రదర్స్ మనీ స్పిన్నింగ్ కోసమా?. ఫ్యూచర్ సిటీ అని పొంకణాలు ఎందుకు ?. కుర్చీలో కూర్చుంటేనో, సమావేశాల్లో తల కిందకీ మీదకీ తిప్పితేనో అభివృద్ధి జరగదు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నా అంటూ ప్రభుత్వ బడి పిల్లల పరువు తీయకు. కేసీఆర్ ప్రారంభించిన గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు అద్భుతమైన ఇంగ్లీష్ మాట్లాడతారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తున్నారు' అని కేటీఆర్ అన్నారు.

## యాదగిరిగుట్టలో భక్తులకు సౌకర్యాలు మెరుగు

నిర్మించినట్లు చెప్పారు. విష్ణు పుష్కరిణీ గుండాన్ని ఏర్పాటు చేశామన్నారు. చంటి బిడ్డ తల్లులకు ప్రత్యేక లాంజ్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల సౌకర్యం కల్పించామని చెప్పారు. రూ. 15కోట్లతో దాతల సహాయంతో అన్నదాన సత్రం నిర్మించామని మంత్రి కొండా సురేఖ అన్నారు. 60కిలోల బంగారు తాపడంతో రాజగోపురం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. లడ్డూ నాణ్యతలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. భద్రాద్రి అభివృద్ధి కోసం కొత్త మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని అన్నారు. రూ. 3కోట్లతో జానకి సదనం నిర్మిస్తున్నామని తెలిపారు. దేవాలయానికి సంబంధించిన 24సేవలు ఆన్ లైన్?లో అందిస్తున్నామని ప్రకటించారు. వేములవాడ దేవస్థానానికి చెందిన 850కోడెలను రైతులకు అందించినట్లు మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. టీటీడీఏ(÷ుఆం) కు ప్రభుత్వం రూ. 70 కోట్లు విడుదల చేసిందని ప్రకటించారు. వెండి పల్లకీలు, బంగారు తాపడం రాజగోపురం నిర్మించాలని నిర్ణయించామన్నారు. రూ.110కోట్లతో బాసర ఆలయ పునర్నిర్మాణం చేస్తామన్నారు. అందుకోసం మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధమైందని అన్నారు. ఆదాయం ఆధారంగా ఆలయాల వర్గీకరణ చేస్తామని వివరించారు. వివాదంలో ఉన్న దేవాదాయ, అటవీ శాఖ భూములపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## ఆప్ నేత సత్యేంద్ర జైన్‌కు భారీ ఊరట

### రెండేళ్ల తరవాత ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ : ఆప్ సీనియర్ నేత, దిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కు భారీ ఊరట లభించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన రెండేళ్ల తర్వాత బెయిల్ వచ్చింది. శుక్రవారం దిల్లీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోల్‌కతాకు చెందిన ఓ కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 మే 30న సత్యేందర్ జైన్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు.. షెల్ కంపెనీల నుంచి సుమారు రూ.4.81 కోట్ల వరకు ముట్టినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికారులు.. ఈ హవాలా కేసును దర్యాప్తు చేశారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో వైద్య కారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తిహాడ్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే.. దిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్ నేతలు కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్ వంటి ముఖ్య నేతలు కొన్ని నెలల పాటు జైలులో ఉండగా.. ఇటీవల వారికి ఊరట లభించిన సంగతి తెలిసిందే. దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు గత నెల సుప్రీంకోర్టు (÷ుబూస।ప। అనీబీసబి) బెయిల్ మంజూరు చేయగా.. దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహాడ్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఇదే కేసులో 17 నెలల పాటు జైల్లో ఉన్న దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియాకు కూడా కొద్దినెలల క్రితం బెయిల్ లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేందర్ జైన్‌కు బెయిల్ రావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# మూసీ పునరావాస మహిళా సంఘాలకు చేయూత

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనుకోకుండా వరదలు వచ్చినప్పుడు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సన్నద్ధంగా ఉంటామని తెలిపారు. పునరావాసం పొందిన బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, అంగన్వాడీ కేంద్రాలలో ప్రవేశం, అలాగే రెండు పడకల గదుల నిర్మాణం ఉచితంగా అందించామని చెప్పారు. మూసీ రివర్ పరిరక్షణలో జిహెచ్ఎంసి అర్బన్ డెవలప్మెంట్ విభాగం ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాగా కృషి చేశారని మంత్రి సీతక్క ప్రశంసించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ కృషి మేరకు బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చడం ముఖ్య భూమిక పోషించినట్లు పేర్కొన్నారు. ఇక నుండి కూడా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళన జిహెచ్ఎంసి పాత్ర కీలకమని మంత్రి సీతక్క ప్రశంసించారు. మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ... మలక్ పేట్ నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు పునరావస కేంద్రాలకు తరలించేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మూసీ నిర్వాసితులకు పిల్లి గుడిసె కాలనీలో 130 కుటుంబాలకు పునరావాసం కల్పించామని తెలిపారు. మూసీ లో చాలా మంది బాధ పడ్డారని ఇప్పుడు ఏ బాధ ఉండదని తెలిపారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మూసీ పునరావాస మహిళా సంఘాలకు రూ.3.44కోట్లను 172 మంది మహిళలకు ఒక్కొక్కరికి 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని మలక్ పేట్, కార్వాన్ శాసన సభ్యులు అహ్మద్ బిన్ బలాల, కౌసర్ మొహమందిన్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సేర్ప్ సి ఇ ఓ దివ్య దేవరాజ్, మూసీ జె ఎండీ గౌతమి, శ్రీనివాస్ రెడ్డి, మూసీ ఈ డి, ఎస్.సి కార్పొరేషన్ ఎండి మల్లయ్య భట్టు, తదితరులు పాల్గొన్నారు.

## యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్

జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని ప్రధాన న్యాయమూర్తికి తమ న్యాయవాది వివరించారని విద్యార్థులు చెప్పారు. సోమవారం రోజు మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రకటిస్తూ విచారణను వాయిదా వేశారు. జీవో 55నే అమలు చేయాలని విద్యార్థులంతా కోరినా.. సీఎం పెడచెవిన పెట్టారని గ్రూప్ 1 అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టుతో మొట్టికాయలు కొట్టించుకోక ముందే ప్రభుత్వం దిగివచ్చి జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా గురించి మాట్లాడుతున్న సీఎం.. జీవో 29 వల్ల నష్టపోయే విద్యార్థుల గురించి ఎందుకు స్పందించడం లేదని గ్రూప్ 1 అభ్యర్థులు నిలదీస్తున్నారు. హైదరాబాద్ అశోక్ నగర్‌లో ఇప్పటికే పోలీసులు దాడులు చేస్తున్నారని గ్రూప్ 1 అభ్యర్థులు వాపోయారు. గ్రూప్ 1 చదివే విద్యార్థులపై దాడులు చేస్తూ.. పోలీస్ స్టేషన్‌లో ఉంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు గ్రూప్ 1 మెయిన్స్ రద్దు చేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ 2.0 ఉద్యమాన్ని మళ్లీ చూస్తారంటూ రేవంత్ సర్కార్‌ను విద్యార్థులు హెచ్చరించారు. జీవో 29 గ్రూప్ 1 విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. సీఎం మొండిగా ఎందుకు వెళ్తున్నారో చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని రాహుల్ గాంధీ చెప్తుంటే, రేవంత్ రెడ్డేమో ఆ స్ఫూర్తిని తుంగలో తొక్కేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో కేసీఆర్ జీవో 55 తెచ్చారని.. గ్రూప్ 1 లో రిజర్వేషన్లు అమలు అయ్యేలా తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 29 తీసుకొచ్చారని.. దీని వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో న్యాయం జరుగుతుందనే ఆశాభావం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వచ్చి విద్యార్థులతో మాట్లాడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## గ్రూప్-4 ఉద్యోగ అభ్యర్థులు ఆందోళన

దీని వల్ల వెనకున్న అభ్యర్థులు నష్టపోతారని వాపోయారు. రెండు వేల పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉందని.. వెంటనే ప్రభుత్వం స్పందించాలని గ్రూప్ -4 అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనతో గాంధీభవన్ వద్ద కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని వారిని నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా.. గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయిన విషయం తెలిసిందే. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో (÷గ్గ÷జీనిణజీనిజీ ఊతిణఠ అనీబీసబి) అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్లపై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

## జానీ మాస్టార్ మంచి వాడు

హైదరాబాద్ : జానీ మాస్టార్ మంచివాడని మరో లేడీ కొరియో గ్రాఫర్ అనీ మాస్టర్ కితాబునిచ్చారు. అతను నిర్దోషి అని తేలితే పరిస్థితి ఏంటని కూడా ప్రశ్నించారు. తనకు తెలిసి జానీ ఎలాంటి తప్పు చేసే మనిషి కాదన్నారు. మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్ అయి ప్రస్తుతం జైలులో ఉన్న విషయం తెలిసిందే. జానీ మాస్టర్‌పై వచ్చిన ఆరోపణలపై కొరియోగ్రాఫర్ అని మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో అని మాస్టర్ మాట్లాడుతూ... జానీపై కేసు పెట్టడంతో తాను షాక్‌కు గురైనట్లు తెలిపారు. నేషనల్ అవార్డ్ క్యాన్సిల్ అవటం బాధించిందన్నారు. అది తెలుగు టెక్నిషియన్ కి ఇచ్చిన పురస్కారమన్నారు. జానీ తప్పు చేసినట్లు ఫ్రూవ్ కాలేదని.. తాను జానీ దగ్గర రెండు సంవత్సరాలు వర్క్ చేసినట్లు చెప్పారు. జానీ మంచివారు.. ఎందుకో వారిపై ఆరోపణలు రావటం బాధాకారం..తప్పు జరిగితే శిక్ష పడాలి.. కానీ జానీ నిరపరాధి అని తెలితే ఏంటి..!! లేడి కొరియోగ్రాఫర్‌గా చెబుతున్నా.. ఈ ఫీల్డ్‌లో ఎంతో కష్టపడాలి. కెరీర్‌లో ఎప్పుడు నాకు కాస్టింగ్ కౌచ్ అనేది ఎదురు కాలేదు. విక్టిమ్ కొన్ని రోజుల వరకు జానీని దేవుడు అని చెప్పింది.. విక్టిమ్ జానీ మాస్టర్ వద్ద వర్క్ చేసేటప్పుడు హ్యాపీగా ఉండేది. కానీ సడెన్‌గా ఆరోపణలు చేయటాన్ని ఎలా చూడాలని అన్నారు. 'జానీ నాకు గురువు.. ఆయన ఇలా జైలులో ఉండటం ఏ మాత్రం కరెక్ట్ కాదనిపిస్తోంది.. అమ్మాయి విషయం కాబట్టి సెన్సిటివ్ విషయం కాబట్టి..ఎవరు మాట్లాడలేకపోతున్నారు? జానీపై ఇండస్ట్రీలోనే కుట్ర పన్నారనే విషయంపై నేను మాట్లాడలేను.. ఏ యూనియన్‌లోనైనా ఇష్యూస్ ఉంటాయి. డాన్సర్ కు హెల్త్ ఇష్యూ వస్తే ఫస్ట్ హెల్ప్ చేసేది జానీ, శేఖర్, భాను మాస్టర్స్. డాన్స్ మాస్టర్స్ యూనియన్ స్టాం÷-రగ్‌గా ఉంటుంది. గతంలో విక్టిమ్‌కు డాన్స్ యూనియన్ కార్డ్ కోసం జానీ మాస్టర్ వైఫ్ గట్టిగా అడిగారు.. విక్టిమ్‌కు కార్డ్ ఇవ్వాలంటే రూల్స్ రెగ్యులేషన్స్ ఫాలో కావాలి.. కానీ జానీ అధ్యక్షుడిగా ఆమె కార్డ్ ఇవ్వకుండా తొక్కి పెట్టారనటం తప్పు. విక్టిమ్ గతంలో నాతో తనకు హీరోయిన్ అవ్వాలని ఉందని చెప్పింది.. ముందు నువ్వు మంచి డాన్సర్ అవ్వమని చెప్పాను. జానీ కేసు జడ్జిమెంట్ కోసం అందరం వెయిటింగ్‌లో ఉన్నాము' అని కొరియోగ్రాఫర్ అని మాస్టర్ చెప్పుకొచ్చారు.

## మూసీపై సిఎం రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం

హైదరాబాద్ : మూసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 'రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధం. ముందు మూసీ నిర్వాసితుల వద్దకు, ఆ తర్వాత ఆర్‌అండ్‌ఆర్ కాలని, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ కట్ట మీదకు పోదాం అక్కడే కూర్చొని మాట్లాడుదాం' అంటూ మాజీ మంత్రి సవాల్ విసిరారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్న సాగర్ ప్రజలకు ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లను కూల్చటాన్ని మాత్రమే బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సీఎం మాటలతో అబద్ధం కూడా ఆశ్చర్యపోయిందన్నారు.

## వయనాడ్‌లో రంగంలోకి సిపిఐ అభ్యర్థి

### ప్రియాంకపై పోటీ పడనున్న సత్యన్ మోకెరి

తిరువనంతపురం : వయనాడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయనున్న ప్రియాంక గాంధీ పై సిపిఐ అభ్యర్థిని నిలపనుంది. కేరళలోని వాయనాడ్ నుంచి ప్రియాంక పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. వామపక్షాలు సీనియర్ సిపిఐ నాయకుడు, మాజీ శాసనసభ్యుడు సత్యన్ మోకెరి(70)ని పోటీకి నిలబెట్టింది. రాహుల్ గాంధీ తన వాయనాడ్ సీటును ఖాళీ చేయడంతో ఆ సీటుకు ఇప్పుడు ఉపఎన్నిక జరుగబోతున్నది. అయితే గమనించాల్సిన విశేషమేమిటంటే ఇది ప్రియాంక గాంధీ తొలిసారి పోటీ చేస్తున్న ఎన్నికల ఘట్టం. సిపిఐ స్టేట్ కౌన్సిల్ గురువారం సమావేశమై సత్యన్ మోకెరి విషయంలో నిర్ణయం తీసుకుంది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బినయ్ విశ్వం మాట్లాడుతూ ' మోకెరి పూర్తి స్థాయిలో పోటీపడతారు. ఆయన దేశంలో జరిగిన అనేక రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. మేము సీనియర్ రైతు నాయకుడిని ఎల్ డిఎఫ్ అభ్యర్థిగా వాయనాడ్ నుంచి నిలబెడుతున్నాము' అన్నారు. మోకెరి ప్రస్తుతం ఆల్ ఇండియా కిసాన్ సభకు జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. అది సిపిఐ రైతు విభాగం. పైగా మోకెరి కొజికోడ్ జిల్లాకు చెందిన స్థానిక వాసి. ఆయన 1987 నుంచి 2001 వరకు మూడుసార్లు శాసనసభ్యుడిగా పనిచేశారు. ఆయన నందపురం అసెంబ్లీ సీటు కు ప్రాతినిధ్యం వహించారు. మోకెరి పార్టీ విద్యార్థి విభాగం 'ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్' నుంచి పార్టీలో చేరారు. ఆయన 'స్టేట్ అగ్రికల్చరల్ డెట్ రిలీఫ్ కమిషన్' సభ్యుడిగా కూడా పనిచేశారు. మోకెరి 2014లో కూడా వాయనాడ్ నుంచి లోక్ సభకు పోటీ చేశారు. నాడు ఆయన కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీ ఎం.ఐ. షానవాస్ చేతిలో 20870 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆయన తన ప్రచారం శనివారం నుంచి కొనసాగిస్తానన్నారు. 'వాయనాడ్ ప్రజలు ఎల్లప్పుడూ వామపక్ష ఉద్యమానికి తోడుగా నిలబడ్డారు. మేము రాజకీయ విధానంలోనే ఓటర్ల వద్దకు వెళ్లి ఓట్లడుగుతాము' అన్నారు.

## రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు

వ్యవహరిస్తోందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడం దారుణమని అన్నారు. ప్రభుత్వానిది చిల్లర నిర్ణయమని.. పేదల పొట్ట కొడుతారా అని బండి సంజయ్ మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయాలని కోరారు. విద్యార్థుల బతుకులను నాశనం చేస్తారా అని నిలదీశారు. 'రాత్రంతా లాటీ చేస్తారా, మీకు కేసీఆర్‌కు తేడా ఏంటీ' అని బండి సంజయ్ ప్రశ్నించారు. 15 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి..60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామంటారా.. ఇంతకంటే సిగ్గు ఉంటుందా.. కేసీఆర్ దారిలోనే మీరూ వెళ్తారా.. కేసీఆర్, రేవంత్ రెడ్డి దొందూ దొందే..మాజీ మంత్రి కేటీఆర్‌కు కొంచెమన్నా సిగ్గుందా.. గ్రూప్-1 ఉద్యోగులకు బ్రాండ్ అంబాసిడర్ లాగా ఫోజ్ ఇస్తున్నావా. 30 లక్షల నిరుద్యోగుల ఉసురు కేసీఆర్‌కే తగులుతుంది. కేసీఆర్, కేటీఆర్‌లను ఎవరూ నమ్మరు. నేనూ అశోక్ నగర్‌కు వెళ్తా. నిరుద్యోగుల కంటే నాకు కేంద్ర మంత్రి పదవి ఎక్కువ కాదు' అని బండి సంజయ్ అన్నారు.

## పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజల దృష్టిని మరల్చడం కోసమే సీఎం రేవంత్ మూసీ అంశాన్ని తీసుకొచ్చా రన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ చతికిలపడిందని విమర్శించారు. నదీ జలాల శుద్ధితో మూసీ నది పునర్జీవ పక్రియ మొదలు పెట్టాలన్నారు. మొదట మూసీ నదిలో వ్యర్థాలు వచ్చి చేరకుండా అడ్డుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చారని మండిపడ్డారు. మూసీలో గోదావరి నీళ్ళను కలపటానికి డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విషవలయం లో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్టాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారాయన. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, కిష్టాపూర్ ఎక్కడికైనా.. సెక్యూరిటీ లేకుండా తానువ స్తానని అన్నారు. విపక్ష నేతలు కూడా రావాలని సవాల్ విసిరారు. అక్కడ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిద్దామన్నారు.

## పలు యూనివర్సిటీలకు విసిల నియామకం

హైదరాబాద్ : తెలంగాణలో పలు యూనివర్శిటీలకు కొత్త వైస్ చాన్సలర్స్ లను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మార్చి 21తో విసిల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం అన్ని యూనివర్శిటీలకు ఇన్‌చార్జ్ విసిలుగా ఐఎఎస్‌లు వ్యవహరిస్తున్నారు. బాసర ట్రిపుల్ ఐటి, మహిళా యూనివర్శిటీ మినహా రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన 10 యూనివర్శిటీలకు తెలంగాణ ప్రభుత్వం గతంలో సెర్చ్ కమిటీలను నియమించింది. ఈ కమిటీలు దరఖాస్తులను పరిశీలించి ఒక్కో యూనివర్శిటీకి ముగ్గురి పేర్లను గవర్నర్‌కి సిఫారసు చేస్తాయి. పది విసి పోస్టులకు 312 మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగా నియమితులై విసిల్లో అనుభవం, కులాలను పరిగణనలోకి తీసుకున్నట్లు అర్థం అవుతోంది. ఇందులో పాలమూరు యూనివర్శిటీ విసిగా జి.ఎస్. శ్రీనివాస్, కాకతీయ యూనివర్శిటీ విసిగా ప్రతాప్ రెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ విసిగా ఎం. కుమార్, శాతవాహన వర్శిటీ విసిగా ఉమేష్ కుమార్ తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు, మహాత్మాగాంధీ వర్శిటీ విసిగా అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్శిటీ విసిగా యాదగిరి రావు, జయశంకర్ వర్శిటీ విసిగా జానయ్య,శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ హార్టికల్చర్ వర్శిటీ విసిగా రాజిరెడ్డిలు నియమితులయ్యారు. ప్రభుత్వ సూచనలతో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. తెలంగాణలో చాలా కాలంగా వీసీల పోస్టులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. దాదాపు ఏడాదిన్నర కాలంగా వీసీలు లేకుండా పోయారు. అంతేకాదు ఇన్‌చార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్‌లను నియమించినప్పటికీ వర్సిటీలో పరిస్థితి ఏమాత్రం మారలేదు. వీసీలు లేక అనేక యూనివర్సిటీల్లో పాలన గాడి తప్పినట్లైంది. పలు వర్సిటీల్లో అక్రమాలు జరిగాయని కూడా ఆరోపణలు వచ్చాయి. సరైన వసతులు లేక అనేకసార్లు విద్యార్థులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందే. తమ సమస్యలు పరిష్కరించాలని కొత్త వీసీలను నియమించాలని విద్యార్థులు పట్టుబట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వసతి గృహాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. హాస్టల్స్‌లో సరైన భోజన సదుపాయం లేక, నాణ్యమైన ఆహారం లేక విద్యార్థులు అవస్థలు పడ్డ సందర్భాలు ఎన్నో. అంతేకాకుండా హాస్టల్స్‌లో విషపు పురుగులు తిరుగుతుండటంతో విద్యార్థులు మరింత భయాందోళనకు గురైన పరిస్థితులు ఉన్నాయి. అలాగే వీసీ పోస్టుల కోసం అనేక మంది ప్రొఫెసర్లు పైరవీలు చేసినట్లు సమాచారం. చివరకు ఎట్టకేలకు వీసీల నియామకంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త వీసీల ఆధ్వర్యంలో యూనివర్సిటీల్లో పరిస్థితి మారుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# 5 స్టార్ రేటింగ్‌లో సింగరేణి ఓసీపీ.1 ప్రాజెక్టు

**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** రక్షణ, ఉద్యోగ భద్రతలో ఉత్తమ పనితీరును కనబర్చి, 5 స్టార్ రేటింగ్ లో నిలిచిన సింగరేణి రామగుండం 3వ డివిజన్ ఓసీపీ.1 ప్రాజెక్ట్ ఉద్యోగులను శుక్రవారం డివిజన్ జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర్ రావు, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ అభినందించారు. ఈ మేరకు ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు అన్ని విభాగాల ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బొగ్గు లిగ్నైట్ గనుల పనితీరు ను స్వీయ మూల్యాంకనం చేయడం, బొగ్గు లిగ్నైట్ కోరకు స్టార్ రేటింగ్ విధానం భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ చే రూపొందించబడిందని, అది 01.04.2019 నుండి అమల్లోకి వచ్చిందన్నారు. 2022-23 పూర్తయిన సంవత్సరానికి, కోల్ కంట్రోలర్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ కార్యాలయం వారు ఉత్తమ పనితీరు కనబరచిన గనుల్లో సింగరేణి నుండి ఓసీపీ.1 ప్రాజెక్టు ను 5 స్టార్ రేటింగ్ లో ప్రకటించడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థలో ఉన్న అన్ని భూగర్భ గనులు, ఓసీపి లలో ఓసీపీ.1 ప్రాజెక్టు మొత్తం 91 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచిందని తెలియ జేయుటకు సంతోషంగా ఉందన్నారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రిచే కొత్త డిల్లీ నగరంలో ఈ నెల 21న బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ మూల్యాంకన లో గని కార్యకలాపాలు, పర్యావరణం, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక పనితీరు, ఆర్ ఆర్, ఉద్యోగి సంక్షేమం, రక్షణ, ఉద్యోగ భద్రత వంటి ప్రమాణాలలో ఓసీపి.1 పాజెక్టు ఉత్తమ పనితీరును కనబరిచి 5 స్టార్ రేటింగ్ సాధించేందుకు కృషి చేసిన కార్మికులకు, సహకరించిన ప్రాజెక్టు మేనేజర్ కు, సూపర్ వైజర్లకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు జీఎం, పీఓ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక ఈ స్ఫూర్తిని తీసుకుని నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మహిళకు అవకాశం కల్పించాలి..

## - టీపీసీసీ అధ్యక్షుడిని కోరిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి...

**జగిత్యాల, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తు ,ప్రజా జీవితంలో కొనసాగుతున్న సీనియర్ మహిళా నాయకురాలినైన నాకు త్వరలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మాజీ సర్పంచ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి కోరారు. ఈమేరకు శోభారాణి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ ను సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి విషయంలో పార్టీ ఒక కమిటీ వేస్తుందని అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థి ఎంపిక చేస్తామని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందని టీపీసీసీ అధ్యక్షులు చెప్పారని శోభారాణి తెలిపారు. ఈసందర్భంగా శోభారాణి మాట్లాడుతూ వచ్చే ఏడాదిలో జరుగబోయే కరీంనగర్ -మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగానున్నాయని దానిలో పోటీకి పార్టీ సహకరించేలా చూడాలని కొరానని చెప్పారు. మహిళగా మూడు దశబ్ధాలుగా పార్టీకోసం కష్టపడుతున్న నాకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించాలని టీపీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశానన్నారు.మాది రాజకీయ నేపధ్యం కలిగిన కుటుంబమని చెప్పారు. నా భర్త కరుణాకర్ రెడ్డి 1988 - 1995 వరకు బతికేపల్లి సర్పంచ్ గా,2001-2006 వరకు



లో జగిత్యాల జిల్లా పెగడపల్లి ఎంపిపిగా పనిచేశారని గుర్తు చేశారు. అలాగే నేను 1995 -2000 వరకు పెగడపల్లి జెడ్పిటిసిగా, 2019 -2024 వరకు పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ గా ప్రజా జీవితంలో ఉన్నామని వివరించారు.ప్రస్తుతం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యాదర్శి గా పనిచేస్తూ రాష్ట్ర మహిళా. కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇచ్చిన కార్యక్రమంలో పాల్గొంటూ, పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తున్నానని చెప్పారు.చిన్న తనంలో ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పోస్టర్లు అంటించడం, కరపత్రాలు పంచడం వంటి ప్రచారంలో పాల్గొన్నానని శోభారాణి పేర్కొన్నారు. అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చిన ఏ కార్యక్రమలోనైన పాల్గొన్నానని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేశానని చెప్పారు.1999లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నానని పార్టీ నిర్ణయం మేరకు తప్పుకుని అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి పాటుపడ్డానని శోభారాణి వివరించారు. ఏనాడు నామినేటెడ్ పదవుల కోసం ఆరాటపడలేదని ,సీనియర్ కాంగ్రెస్ నాయకురాలిగా,కాంగ్రెస్ పార్టీలో కష్టపడే మహిళా నేతగా రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షుడిని కలిసి వినతిపత్రం ఇచ్చానని శోభారాణి తెలిపారు..


# క్రీడల్లో రాణించినప్పుడే ఏకాగ్రత, పట్టుదల పెంపొందుతాయి

- ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్
- ప్రిన్సిపల్ కృష్ణప్రియ



**సుల్తానాబాద్, అక్టోబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** క్రీడల్లో రాణించినప్పుడే ఏకాగ్రత,పట్టుదల పెంపొందుతాయని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన 68 వ పాఠశాలల పెద్దపల్లి జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల బాలికల వాలీబాల్ క్రీడా పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడే చదువులో ఏకాగ్రత పట్టుదల పెంపొందుతాయని, పెద్దపల్లి జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో డి ప్రియదర్శిని, కే లాస్య, ఖుషి,14 సంవత్సరాల బాలుర విభాగంలో ఏ అద్వైత్, ఎం అక్షిత్, సుశాంత్, 17 సంవత్సరాల విభాగంలో నిఖిల్, లిఖిత మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని, క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యందృఢంగా ఏర్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ పాల్గొన్నారు.

# 10 రూ. కైన్స్ పంపిణీ చేసిన యూనియన్ బ్యాంక్



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** ఆర్ బీఐ ఆదేశాలమేరకు లక్ష్మినగర్ యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు శుక్రవారం 67 వేల రూపాయల విలువైన 10 రూపాయల కైన్స్ పంపిణీ చేశారు. 10 రూపాయల కైన్స్ చెల్లవంటూ పుకార్లు పుట్టిన నేపథ్యంలో, కైన్స్ పూర్తి స్థాయిలో చెలామణి లోకి తేవాలనే యోచనతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు 10 రూపాయల కైన్స్ విడుదల చేసిన కైన్స్ ను లక్ష్మినగర్ బ్రాంచ్ బ్యాంక్ మేనేజర్ హిమాన్షు బరిక్, అసిస్టెంట్ మేనేజర్, క్యాషియర్ ఎస్.లుక్మాచారీ ఖాతాదారులకు 67 వేల రూపాయల విలువైన కైన్స్ పంపిణీ చేశారు.

# పద్మశాలి దసరా మేళాలను విజయవంతం చేయండి

## పెద్దపల్లి జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య



**సుల్తానాబాద్, అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 20న హైదరాబాదులో నిర్వహించే పద్మశాలి దసరా మేళా ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పద్మశాలి సేవా సంఘం జిల్లా అడాక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో చలో హైదరాబాద్ ఎల్బీనగర్ లో నిర్వహించే దసరా మేళ పోస్టర్లను స్థానిక పద్మశాలి సంఘం నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీల అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి రానున్న రోజుల్లో పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీల ను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి అలై బలై ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని, పున్న గణేష్ నేత, ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, దసరా మేలా చైర్మన్ కౌకుంట్ల రవితేజ, ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు ఆదివారం అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ప్రతి ఒక్క పద్మశాలి ని చైతన్య పరిచేందుకే ఈ వేదిక కార్యక్రమమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం జిల్లా అడక్ కమిటీ మెంబర్ పెగడ చందు, పద్మశాలి నేతలు కొండ సత్యనారాయణ, పెగడ పరుశ రాములు, కామణి రాజేంద్రప్రసాద్, వలస భాస్కర్, సతీష్, పెగడ ఐలయ్య, ఇప్పకాయల నారాయణ, గుడ్ల సత్యనారాయణ, నల్ల రాజేశం, దూడం సతీష్, వెంగళ అంజయ్య, లతోపాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో కార్మికునికి గాయాలు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ వకీల్ పల్లి గని ఆవరణలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో జి. పరమేశ్ అనే ఎలక్ట్రీషియన్ ట్రైనీ గాయపడ్డాడు. ఉదయం గని ఆవరణలోని మైసమ్మ గుడి వద్ద లాడర్ పైన ఎక్కి ఎలక్ట్రీషియన్ పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా లాడర్ విరిగి క్రింద పడి గాయపడ్డాడు. కాగా సమాచారం అందుకున్న ఐఎన్టియుసి డివిజన్ ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి తోటి కార్మికులతో కలిసి, గాయపడిన పరమేశ్ ను గోదావరిఖని లోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్, అక్టోబర్ 18( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్ ను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ లైబ్రరీస్ వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు.అన్నయ్య గౌడ్ సర్పంచ్ గా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా సుదీర్ఘ కాలం పాటు పని చేశారు. తన నియామకానికి సహకరించి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్సింగ్ లకు అన్నయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నయ్య గౌడ్ నియామకం పట్ల సుల్తానాబాద్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వర్షం వ్యక్తం చేశారు.

# సెంట్రల్ టెలికాం బోర్డ్ మెంబెర్‌గా బైండ్ల కుమార్



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్ ):** భాజపా సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ను కేంద్ర ప్రభుత్వం టెలికంబోర్డు మెంబర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నియమాక పత్రాన్ని మెదక్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ బోర్డు కమిటీ మెంబర్ యం.రఘునందన్ రావు చేతుల మీదుగా అందజేశారు. మెదక్ పార్లమెంట్ ఎం రఘునందన్ రావు మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ గెలుపు కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను పార్టీ గుర్తించి బైండ్ల కుమార్‌ను టెలికం బోర్డు మెంబర్‌గా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ



**కరీంనగర్ టౌన్, అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** మానకొండూర్ మండలం రంగపేట గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగా 6 నెలలు నిండిన పాపకు గోపు చిక్కు కి అన్నప్రాసన చేయటం జరిగింది. తక్కువ బరువు ఉన్న పిల్లల తల్లి దండ్రులకు లోప పోషణ గురించి అవగాహన కల్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గోపు ముంజల, పాఠశాల ఉపాధ్యాయులు కిరశణకుమారి. సుచేత, కారధిదర్శి తిరుమలేశ్, ఆశావర్కర్స్ అంజలి, భాగ్యలక్ష్మి, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్నారి ఆరుష్ జన్మదిన వేడుకలు







**కూకట్ పల్లి అక్టోబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి వివేకానందనగర్ కాలనిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మనవడు చిన్నారి జనంపల్లి ఆరుష్ జన్మదిన వేడుకలు రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ, పత్రికా విలేకరుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురంధర్ రెడ్డి మాట్లాడుతూ తమ మనవడి పుట్టిన రోజు వేడుకలను పత్రిక విలేకరులు, కమిటీ సభ్యులు, కాలనీ వాసుల సమక్షంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, నదీ పై వంతెన ఎంత అవసరమో పత్రికా విలేకరులు, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య చాలా ముఖ్యమని, అలాంటి వారికి తమ మనవడి పుట్టినరోజు సందర్భంగా సుమారు 15 మందికి శాలువాలతో సన్మానం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, పత్రిక విలేకరులకు, కమిటీ సభ్యులకు, కాలనీ వాసులకు పేరుపేరునా తమ మనవడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తమ మనవడికి ఆరోగ్యం, విద్యా, ఐశ్వర్యాలు, మంచి గుణగణాలు కల్పించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, కమిటీ సభ్యులు శ్రీధర్, జి.ప్రసాద్, కిషోర్, వెంకటేశ్వరరావు, పి. సూర్యనారాయణ, రవి కిరణ్, సూర్యనారాయణ, పురుషోత్తం, నారాయణరెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఉపాధి రంగాలను బలోపేతం చేయాలి!

తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్నాయి. స్కిల్ లేకపోవడం వల్లనే అని తెలంగాణ సిఎం రేవంత్ ఇటీవలే ప్రకటించి, స్కిల్ వర్సిటీకి పునాది వేశారు. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా రాణిస్తారు. అది ఓ పక్క జరుగుతుండగానే ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇచ్చేలా చేయాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా యుద్ధప్రాతిపదికన సాగాలి. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలి. ఎందుకంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి నిరుద్యోగుల్లో ఆశ పెరిగింది. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ త్వరలో అమెరికా వెళ్లనున్నారు. పారిశ్రామక వేత్తలకు చంద్రబాబ కూడా రెడ్ కార్పెట్ పరిచారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఎపుడో వచ్చింది. ప్రభుత్వ ఖజానాలో కొంత ప్రైవేటుకు ఇచ్చి ప్రభుత్వ రంగ బ్యాంకుల చేత రుణాలు ఇప్పించిన తరువాత ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు ఎవరికి అందుబాటులో ఉన్నాయి? ఎవరి మీద భారాలు పడుతున్నాయన్నది ఆలోచించాలి. పన్నులు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు ఉండరాదు. ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. కోల్‌కొతా– చెన్నరు రహదారి పక్కన తమిళనాడు సరిహద్దులో ఉన్న పేరు మోసిన ఎస్.ఇ.జెడ్.లో భూములు కోల్పోయిన రైతులు గతిలేక ఎస్.ఇ.జెడ్ భూముల్లోకి గొడ్లు రాకుండా చూసుకునే కూలీలుగా మారడానికి కూడా సిద్ధపడుతున్నారు. గంగవరం పోర్టులాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు ఏమవుతున్నారు. ఈ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పడివున్నారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్.ఇ.జెడ్ లో ఉన్న ఒక కంపెనీలో భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు చెందిన 70 శాతం మంది కార్మికులుగా చేరారు. కానీ 12 సంవత్సరాల తర్వాత కూడా కంపెనీ వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. నైపుణ్యాన్ని బట్టి వేతనాలు ఇవ్వలేదు. కంపెనీ చేసిన ఆర్థిక తప్పిదానికి ప్రస్తుతం మూతపడింది. భూములు ఇచ్చిన కార్మికుల రెక్కలు ముక్కలయ్యాయి.ప్రజల భాగస్వామ్యం ఉన్నా ఏమీ మెరుగ్గా ఒరగబెడుతుందో ప్రభుత్వం చెప్పాలి. నిజంగా చెప్పాలంటే ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. యూనియన్లు పెట్టుకోనివ్వటం లేదు. అలా ముందుకు వచ్చిన వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారు. ప్రైవేట్ పరిశ్రమల్లో గుర్తింపు ఎన్నికలు మూలపడ్డాయి. తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని అర్థం చేసుకోవాలి. నీస వేతన చట్టం ప్రకారం 5 సంవత్సరాలకు ఒకసారి కార్మికులు వేతనాలు పెంచాలి. ఆయా కంపెఈల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. అదానీ పోర్టులో కూడా ఇదే పరిస్థితి. కార్మికులను కదలకుండా చేయటానికి పోర్టుల్లో, ఎస్.ఇ.జెడ్ లలో పోలీసు స్టేషన్లు వచ్చాయి. యూనియన్లకు ప్రవేశం లేదు. విడివిడిగా ఉండే ప్రైవేట్ పరిశ్రమలన్నింటిలో కూడా ఇదే పరిస్థితి. అంటే భూములతో పాటు అన్ని వసతులు కల్పిస్తే లాభపడుతున్నది కేవలం పరిశ్రమల యజమానులే తప్ప ప్రజలు కాదని ప్రభుత్వాలు గుర్తించాలి. ఇలాంటి పరిస్థితులు కల్పించే కంపెనీలను దగ్గరకు రాకుండా చూడాలి. ప్రభుత్వమైనా ఆ పథకం ఇస్తాం, ఈ పథకం ఇస్తామని మభ్యపెడుతున్నాయి తప్పిస్తే కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉదద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. పెత్తందార్లను తయారు చేసి ప్రజలను వెట్టి చాకీరీ చేయించుకోవడానికి కాదని ప్రభుత్వాలు గుర్తించాలి. అలాంటి వారి కోసం రైతులు ఎందుకు భూములు త్యాగం చేయాలి. ఎందుకు కూలీలుగా మారాలి అన్నది గుర్తించాలి. అలాకాకుండా భూముల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. పర్యావరణం కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అలా చేస్తేనే ఉపాధి ఉద్యోగ రంగాలు బలపడతాయని గుర్తించాలి.

# ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైకాపా



### వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించిన జగన్
### ప్రజల ఆకాంక్షల మేరకు నడుచుకోవాలి
### పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు

అమరావతి : గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాపా సర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. వ్యవస్థలన్నింటిని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ఈ సమావేశం పట్ల రాష్ట్రం మొత్తం ఎందుకు ఆసక్తి కనబరుస్తుందో ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. చేసిన పనులను ఎప్పటికప్పుడు సమీక్షించుకుని పార్టీ భవిష్యత్తు దృష్ట్యా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ నమ్మకంతో ప్రజలు మనకు ఓటేశారో ఆ నమ్మకాన్ని అంతా నిలబెట్టుకోవాలని సూచించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా. భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించాలి. ఐదేళ్లు తీవ్రంగా నష్టపోయి, కష్టనష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తల బాధను సమన్వయం చేసుకోవాలన్నారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. ఈ విధంగా అధికారులు సహా వ్యవస్థలన్నీ నాశనమైన పరిణామాలు గతంలో చూడలేదన్నారు.వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించటం, పరిమిత వనరుల కారణంగా అన్నీ సరిచేయటానికి సమయం పడుతోందని తెలిపారు.తనను జైల్లో పెడితే పవన్‌కల్యాణ్ వచ్చి పరామర్శించి.. తెదేపాతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోదీ నుంచి అందరూ నేర్చుకోవాలని.. పట్టుదల, కృషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాపా చేయని తప్పులు లేవని.. అందుకే ప్రజలు చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి 93 శాతం స్ట్రయిక్‌రేట్ ఇచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్రపక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి. ఎన్నికల సీట్ల కేటాయింపులో తెదేపాకు అండగా ఉన్నవర్గాలకు ప్రాధాన్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. 'ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం అని వివరించారు. గెలిచాం మన పని అయిపోయిందని అనుకుంటే చాలా సమస్యలు వస్తాయి. ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థితుల వల్ల పార్టీని నమ్ముకున్న కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయాం. న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం. ప్రజలు మనల్ని విశ్వసించారు.. దాని ప్రకారం ముందుకెళ్లాలి. ఇప్పుడు అందరిపై బాధ్యత ఉంది. ఎన్ని అరాచకాలు చేయకపోతే 151 సీట్లు వచ్చిన వైసీపీ 11కి పడిపోయిందో ప్రతీ ఒక్కరూ గ్రహించాలని అన్నారు. 'మనమూ అదే తీరున వెళ్తే రాష్ట్రం మళ్లీ రావణ కాష్టమే.. తప్పు చేసిన వారిని వదిలి పెట్టకూడదు, అలాగని కక్షసాధింపులకు వెళ్లకూడదు... ఈ వ్యత్యాసాన్ని గమనించాలి. సంఘటిత శక్తిగా పనిచేస్తేనే ప్రజల అంచనాలను అందుకోగలం. ఎన్డీఏలో ఎవ్వరు తప్పు చేసినా ఆ ప్రభావం ముఖ్యమంత్రి మీదే ఉంటుందని ప్రతీ ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. నాయకుడికి విశ్వసనీయత రావాలంటే ఎంతో సమయం పట్టినా... చెడకొట్టుకోవాలనుకుంటే నిమిషం చాలు. నాతో సహా ఎవరికైనా ఇదే ఫార్ములా వర్తిస్తుంది. తదుపరి ఎన్నికలకు సిద్ధమవుతున్నామనే సంకేతం ఇచ్చేందుకే నిన్న ప్రధాని ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశంలో ఐదు గంటలు కూర్చున్నారు. ఇక్కడ మనమూ అదే సిద్ధాంతాన్ని అనుసరించాలి' అని స్పష్టం చేశారు.గత ఐదేళ్లు సాగిన అరాచకం కారణంగా నాతో సహా, ప్రజలు, నేతలు అంతా ఇబ్బంది పడ్డారు. గెలిచాం కాబట్టి ఇక మన పని అపోయిందనుకుంటే చాలా ఇబ్బందులు ఉంటాయని గుర్తించాలి. యువత, విద్యావంతులు ఇలా దాదాపు 65 మంది కొత్త ఎమ్మెల్యేలు వచ్చారు. మంత్రుల్లో 18 మంది కొత్తవారే ఉన్నారు. ప్రతీ ఇంట్లోనూ చిన్నపాటి సమస్యలుండి సమన్వయం చేసుకున్నట్లే... కుటుంబం లాంటి పార్టీలోనూ ఉండటం సహజం' అని చంద్రబాబు వెల్లడించారు. ఇసుక, మద్యం విధానాల్లో వైసీపీ చేసిన తప్పే పార్టీ నాయకులూ చేస్తానంటే ఊరుకోనని హెచ్చరించారు. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి వస్తే పార్టీకి, నేతలకూ ఇబ్బందే అని అన్నారు. ఇసుక, మద్యం అంశాల్లో ప్రతీ ఒక్కరికీ క్రమశిక్షణ అవసరమని స్పష్టం చేశారు. మాగుంట కుటంబం ఎప్పటి నుంచో మద్యం వ్యాపారంలో ఉందని... అలాంటి వాళ్లు తప్ప మిగిలిన వాళ్లు కొత్తగా మద్యంలో వేలు పెడతామంటే కుదరదన్నారు. మద్యంలో వైసీపీ నేతలు దోచిన డబ్బు బస్తాలు బస్తాలుగా వారి దగ్గర ఉందన్నారు. 'మన దగ్గర మంచి లేకపోతే... డబ్బు ద్వారా ఏ ఎన్నికా గెలవలేం. మద్యం, ఇసుక విధానాలపై మళ్లీ విడిగా అందరితో మాట్లాడతా. ప్రతీ నియోజకవర్గంలో ఒకటి అంతకంటే ఎక్కువ పారిశ్రామిక పార్కులు పెడతాం. రైతుల భాగస్వామ్యంతోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. రైతుల భూముల్ని అభివృద్ధి చేసేందుకు డెవలపర్స్ ముందుకొస్తే,రైతులకు పరిశ్రమల్లో భాగస్వాముల్ని చేసి వారి జీవితాల్లో మార్పులు తీసుకొస్తాం. వైసీపీ తవ్విపోయిన గుంతలను దాదాపు రూ.700 కోట్లు ఖర్చు పెట్టి మనం పూడ్చుతున్నాం. గ్రామాల్లో, పట్టణాల్లో టన్నుల కొద్దీ వైసీపీ చెత్తపేర్చినా మన నేతలెవ్వరూ చూడట్లేదు, మాట్లాడట్లేదు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా... పరిష్కరించే బాధ్యత నాయకులదే. ఎన్నికల్లో సూపర్ 6 పథకాలు మాదిరి ప్రభుత్వం సూపర్ 6 పాలసీలు తీసుకొచ్చింది. ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ 6 పాలసీలు గేమ్ ఛేంజర్ కానున్నాయి' అని పేర్కొన్నారు.'2029లో మళ్లీ గెలవాలంటే ఎన్డీఏ ను అనుసంధానం చేసుకోవాలి. ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ ఎమ్మెల్యేలను భాగస్వాముల్ని చేస్తా. రాష్ట్ర ప్రభుత్వం చేసే పనులతో పాటు కేంద్రం చేసే పనుల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మూడు పార్టీలు సమన్వయం చేసుకోవటం, అవసరమైన సందర్భాల్లో అధ్యక్షులు మాట్లాడుకోవటం చేస్తాం. తెలుగుదేశం ఎమ్మెల్యేలు లేని 41 నియోజకవర్గాల్లో టీడీపీని కాపాడుకోవటంతో పాటు మిత్రపక్ష ఎమ్మెల్యేలకు అండగా నిలవాలి. ఎవరిదారి వారు చూసుకుంటే మళ్లీ ఎన్నికలొచ్చినప్పుడు ఇబ్బందులు తలెత్తుతాయి కాబట్టీ ప్రతీ నియోజకవర్గంలో మూడు పార్టీల సమన్వయం అవసరం. ప్రతీ సమస్యా నా దగ్గరకే రావాలి, నేనే పరిష్కరించాలంటే కుదరుదు. మంత్రులూ దీనికి బాధ్యత తీసుకోవాలి. ప్రజా వినతులను పరిష్కరించటానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి బాధితుల్లో నమ్మకం పెంచాలి. వచ్చే ప్రతీ వినతి సాధ్యం కాకపోతే ఎందుకు సాధ్యం కాదో వివరణ ఇవ్వాలి, సాధ్యమయ్యే ప్రతీ వినతి పరిష్కరించాలి' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# మాజీ మంత్రి బంధువులపై కేసు

### మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు
### బిల్డింగ్ ఆక్రమించారని వ్యక్తి ఫిర్యాదు

హైదరాబాద్ : మాజీ మంత్రి బంధువులపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. తమ ప్రాపర్టీలో మాజీ మంత్రి బంధువులు అక్రమంగా వచ్చి ఉంటున్నారంటూ బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి బంధువులపై మియాపూర్‌లో ట్రెస్‌పాస్, చీటింగ్ కేసు నమోదు అయ్యింది. దండు లచ్చిరాజు అనే వ్యక్తికి మియాపూర్‌లో ఐదు అంతస్థుల ప్రాపర్టీ ఉంది. అయితే మాజీ మంత్రి బంధువులు అక్రమంగా ఆక్రమించుకుని అక్కడే ఉంటున్నారని సదరు బాధితుడు వాపోయాడు. తన్నీరు గౌతం, బోయినిపల్లి వెంకటేశ్వర రావు, గోని రాజకుమార్ గౌడ్, గారపాటి నాగరవి, జంపన ప్రభావతి, తన్నీరు పద్మజారావు తన ప్రాపర్టీని ఆక్రమించారని బాధితుడు దండులచ్చిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫాస్కో హాస్పిటాలిటీ సర్వీసెస్ పేరుతో ప్రామిసరీ నోటు తీసుకుని చీటింగ్‌కు పాల్పడ్డారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. బ్లాంక్ చెక్, బ్లాంక్ ప్రామిసరీనోటు తీసుకుని మరీ మాజీ మంత్రి బంధువులు చీటింగ్‌కు పాల్పడ్డారని.. తనకు తెలియకుండానే తన ఇంటిని అమ్మేశారని ఫిర్యాదు చేశారు. జంపన ప్రభావతి మీద లచ్చిరాజు ఆరోపణలు గుప్పించారు. తనకు వ్యతిరేకంగా ఇంజంక్షన్ ఆర్డర్ తెచ్చారని ఆరోపించారు. ఈ విషయంపై 2019 నుంచి లచ్చిరాజు పోరాడుతున్నట్లు తెలుస్తోంది. కేసు నమోదు అయిన వాళ్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్‌రావుగా సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారం

విజయవాడ : ట్రూ అప్ చార్జీలపేరుతో రూ.8, 114 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపద్దని సిపిఎం పార్టీ మైలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మైలవరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు, కోట కళ్యాణ్ లు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపాలని చూస్తున్నారని, గతంలో కూడా టిడిపి అధికారంలో ఉన్న సమయంలో కరెంట్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని మరల ఈ ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, మండల కమిటీ సభ్యులు రావూరి రమేష్ బాబు, సిహెచ్ సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లంక వెంకటేశ్వరరావు, మంద స్వామి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


# బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపులు

### 5కోట్లు డిమాండ్ చేస్తూ పోలీసులకు మెసేజ్
### అప్రమత్తం అయిన పోలీసులు..మెసేజ్‌పై ఆరా

ముంబై : బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ అగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. ముంబయి ట్రాఫిక్ పోలీసుల వాట్సప్ నంబర్‌కు ఈ మెసేజ్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం రాత్రి ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఈ మెసేజ్ వచ్చింది. 'ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్ ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే ఇటీవల హత్యకు గురైన మాజీ ఎమ్మెల్యే సిద్ధిఖీ కంటే ఆయన దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని దుండగులు అందులో బెదిరించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని, మెసేజ్ ఎక్కడినుంచి వచ్చిందన్న దానిపై విచారణ జరుపుతున్నామని ముంబయి పోలీసులు వెల్లడించారు. ఈనేపథ్యంలో బాంద్రాలోని ఆయన నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా.. సల్మాన్‌ఖాన్‌కు ఇలా బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఆయనకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక, అంతకుముందు పన్వేల్ ఫామ్‌హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలం రేపింది. నటుడి ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచింది. ఇదిలాఉండగా.. సల్మాన్ ఖాన్ స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ గతవారం దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే.

# ద్వారకా తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

ఏలూరు : ఏలూరు జిల్లాలోని లోని ప్రముఖ పుణ్య క్షేత్రం ద్వారకా తిరుమల చిన తిరుపతిలో ఆశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 6 వ రోజు శుక్రవారం చిన వెంకన్న రాజమన్నార్ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలాగే రాత్రి 7 గంటలకు స్వామి వారి రథోత్సవం జరగనుంది.కాగా ద్వారకా తిరుమలలో ఏడాదిలో రెండు సార్లు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఒకసారి వైశాఖమాసంలో, మరోసారి అశ్వయుజ మాసంలో స్వామివారికి వైభవంగా బ్రహ్మోత్స వాలు జరుపుతారు. ఈ బ్రహ్మోత్స వాలను ఎనిమిది రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. శుక్రవారం ద్వారకా తిరుమలలోని మాఢ వీధుల్లో స్వామివారి రథోత్సవం నిర్వహిస్తారు. అశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు జరిగే 8 రోజులపాటు వివిధ వాహనాలపై స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనం ఇస్తారు. కాగా శనివారం ఉదయం ఏడు గంటలకు చక్రస్నానం, రాత్రి ఏడు గంటలకు శ్రీవారి ధ్వజావరోహణ కార్యక్రమాలు జరుగుతాయి. కాగా గురువారం చిన వెంకన్న కల్యాణం తంతును అర్చకులు వైభవంగా నిర్వహించారు. సర్వాభరణ భూషితుడై, పెండ్లి కుమారుడిగా సర్వజగరకుడైన శ్రీవారు. బుగ్గన దుక్కలతో సిగ్గులొలుకుతున్న అలివేలు మంగ ఆండాళ్. దేవేరులను పరిణయమాడారు. ఈ కల్యాణ ఘడియలో స్వామి చిన్న మంగళ స్వరూపాన్ని వీక్షించి భక్తులు తరించారు. ఈ బద్భుత దృశ్యం ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి ఆవిష్కృతమైంది. తొలుత రాత్రి తొక్కు వాహనంపై శ్రీవారు,అమ్మవార్ల కల్యాణమూర్తులను, ఉంచి అలంకరించి ఆట అనివేటి మండపంలో ఏర్పాటు. చేసిన వేదిక దగ్గరకు తీసుకొన్ని అక్కడ బంగారు సింహాసనంపై కళ్యాణమూర్తులను ఉంచి అర్చకులు కళ్యాణ తంతును ప్రారంభించారు. ఎమ్మెల్యే మద్దిపాటి, ట్రస్ట్ విద్యుతరావు మూర్తులకు మధువర్యాలను సమర్పించారు సుముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ధరింపచేసి భక్తుల గోవిందనామ స్మరణల నడుమ మాంగల్య చారణ, తలంబ్రాలు వైభవోపేతంగా జరిపించారు. అలండు ఈవో ఎస్వీఎస్ఎన్ మూర్తి కల్యాణ ఏర్పాట్లను పర్యవేక్షించగా, ఈఈ భాస్కర్ పాల్గొన్నారు.



ఆధ్యాత్మికం

# సజావుగా గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి

## - తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి

## - గ్రూప్స్ పరీక్షల నిర్వహణ తీసుకోవాల్సిన చర్యల పై తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, అక్టోబర్ -18: ( ది క్రైమ్ న్యూస్ ):** జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి( అడ్మిన్) రాజుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమిషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షిట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్లను నియమించామన్నారు. గ్రూప్ 3 పరీక్షకు 3 పేపర్, గ్రూప్ 2 పరీక్ష 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో సంబంధిత జిల్లాలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందని,జిల్లా నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ (లోకల్ భాడిస్) అరుణా శ్రీ, పోలీసు నోడల్ అధికారిగా డి.సి.పి( అడ్మిన్) రాజు నియమించామని






తెలిపారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాశ్, ఏసిపి ప్రతాప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీఏ విద్యార్థినికి ఎమ్మెల్యే చేయూత...



**కరీంనగర్ టౌన్, అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సాయబ్ పల్లెకు చెందిన ఎంబీఏ విద్యార్థిని కామెర సమతకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్థికంగా చేయూత నందించారు. నేతకాని సామాజికవర్గానికి చెందిన కామెర సంపత్ కుమార్తె సమతను కరీంనగర్ లోని నిగమా కళాశాలలో ఎంబీఏ చదివిస్తున్నాడు. అయితే ఫీజులు కట్టలేని పరిస్థితిలో కాలేజీ మానేసింది. కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంపు కార్యాలయానికి పిలిపించి ప్రథమ సంవత్సరానికి సంబంధించిన ఫీజు మొత్తాన్ని చెక్ రూపంలో సమతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, కొండల్ రెడ్డి, జి.రాజేందర్ రెడ్డి, టి.రాజేందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, కొత్త తిరుపతిరెడ్డి, ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## - త్రాగునీటి నాణ్యత పరీక్షలు పక్కాగా నిర్వహించాలి





**పెద్దపల్లి, అక్టోబర్-18: ( ది క్రైమ్ న్యూస్ ):** ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యత పరీక్షలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ డివిజన్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ సబ్ డివిజన్ కార్యాలయాలను సైతం కలెక్టర్ తనిఖీ చేశారు. మిషన్ భగీరథ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి నాణ్యతను పరీక్షించే జిల్లా లాబరేటరీ పరిశీలించిన కలెక్టర్ నీటి నాణ్యత పరీక్షల రికార్డులను చెక్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నాణ్యత పరీక్షలు పక్కాగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి అంశంలో ఎటువంటి అలసత్వం వహించకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పి.జె.ఆర్ నగర్‌లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

## - బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్





**కూకట్ పల్లి అక్టోబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలని డివిజన్ అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య నెలకొన్న ప్రాంతంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి డ్రైనేజీ సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజ్ సమస్య పిజెఆర్ నగర్ కాలనీ వాసులకు శాపంగా మారింది అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కేవలం తాత్కాలిక మరమ్మత్తులు చేసి చేతులు దులుపు కుంటున్నారన్నారు. నూటికి 98 శాతం అభివృద్ధి జరిగిందని గొప్పలు చెబుతున్న స్థానిక కార్పొరేటర్ కి పీజేఆర్ నగర్ కాలనీ డ్రైనేజ్ సమస్య కనపడతా లేదా అన్నారు. గత వారం రోజులుగా మురుగు పొంగి దుర్వసన వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కూతవేటు దూరంలో ఉన్న ఎమ్మెల్యే సమస్యను పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రజల ఆరోగ్యం కన్నా పర్సనల్ ఎజెండానే ముఖ్యమని ఎద్దేవా చేశారు. అలాగే నరేందర్ రెడ్డి,రామరాజు మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తిరునగరి శ్రీనివాస్, నర్సింహాచారి, రమేష్, రఘు, శ్రీనివాస్ రెడ్డి, విష్ణు, అనిత, జ్యోతి సురేష్, సుధాకర్, ప్రకాష్, సాయి, గణేష్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జిల్లాస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

## - మాజీ జడ్పిటిసి పోశం నరసింహ రావు



**మణుగూరు, అక్టోబర్ 18, (ది క్రైమ్ న్యూస్):** త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో క్యాడరును సిద్ధం చేయడానికి అందరం కలిసి కష్టపడి పార్టీకి పునర్వైభవం తీసురావడానికి పినపాక నియోజకవర్గం పరిధిలోని అన్ని మండల కేంద్రంలోని ముఖ్యనేతలు సిద్ధపడాలని మణుగూరు మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ కొత్తగూడెంలో జిల్లాస్థాయి బి ఆర్ ఎస్ పార్టీ సమావేశం జరుగుతుందని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, సహకార సంఘాల అధ్యక్షులు, రైతు సమన్వయ కమిటీ చైర్మన్లు, వార్డు సభ్యులు, మహిళా అధ్యక్షులు, యువజన అధ్యక్షులు, బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల అధ్యక్షులు, మైనార్టీ కమిటీల అధ్యక్షులు, టీబీజీకేఎస్ బీఆర్టియు నాయకులు మరియు సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, సోషల్ మీడియా నాయకులు, ఇంకా వివిధ స్థాయిలో పనిచేసిన మాజీ ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని కోరుతుమన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లానాయకులు పాల్గొంటారని తెలిపారు.

# ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలకు గడువు పెంపు...

**జమ్మికుంట అక్టోబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సరస్వతిక విశ్వవిద్యాలయం డిగ్రీ దూర విద్యలో బిఏ బీకాం బీఎస్సీ కోర్సులలో ప్రవేశాలకు ఈనెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్, కోఆర్డినేటర్ డాక్టర్ కే రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ద్వితీయ తృతీయ సంవత్సరం చదువుతున్న వారు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన సమాచారం కోసం 7382929775 నెంబర్‌కు గాని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే స్టడీ సెంటర్లో గానీ సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ గైడులు పంపిణి




**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** సంవత్సరానికి 12000/- చొప్పున నాలుగు సంవత్సరాల కాలంపాటు కేంద్రప్రభుత్వ ఆర్థికచేయూతకే డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎక్షామినేషన్ తెలంగాణ వారు నవంబరు 24న నిర్వహించే ఎన్ఎంఎంఎస్ ప్రతిభ పరీక్షకు ధరఖాస్తు చేసుకున్న కల్వచర్ల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు చేయూతగా కల్వచర్ల విశ్రాంత సింగరేణి ఉద్యోగి వేముల వెంకటేశ్వర్లు మూడు వేల రూపాయల ఖరీధు చేసే ఎన్ఎంఎంఎస్ గైడులు, నోటుబుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయుల సూచనతో ఈ ఆర్థికచేయుతకు ముందుకు వచ్చినట్లు తెలుపుతూ, ఈ పరీక్షలో ప్రతిభ కనబర్చి తాము ఉపకారవేతనం పొందటమేకాకుండా, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు, పాఠశాలకు పేరుతేవాలని దాత వేముల వెంకటేశ్వర్లుతో పాటు, ప్రధానాచార్యులు శోభన్ రావు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవళ్ళ వనజ, గుండేటి సత్యనారాయణ, కుంట వెంకటేశం, ఆడెపు రవి, కంది సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

## -మంథని సిఐ రాజు

**ముత్తారం.అక్టోబర్.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని సీఐ రాజు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనమవుద్దని అన్నారు. మత్తు పదార్థాల జోలికి పోకుండా బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని, ఎక్కడైనా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇస్తే ఆర్థికంగా నష్టం జరగకుండా అరికట్టవచ్చని తెలిపారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమ, నిబంధనలను తప్పకుండా పాటించాలని, తల్లిదండ్రులకు కూడా వాటి గురించి వివరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో మంథని నియోజకవర్గం అభివృద్ధి

## - నియోజకవర్గంలో పలుభివృద్ధి పనులకు నిధుల మంజూరు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోనే మంథని నియోజకవర్గంలో పాటు తెలంగాణ రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలో పలుభివృద్ధి పనులకు నిధుల మంజూరు పట్ల మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కమాన్ పూర్ మండలం లోని పలు అభివృద్ధి పనుల కు పంచాయితీ రాజ్ రూరల్ డెవలప్ మెంట్ నిధుల కింద నిధుల మంజూరు పట్ల హార్షం వ్యక్తం చేస్తూ నిధులు మంజూరు చేయించిన ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాలా రాజు సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలకేంద్రం నుండి పెంచుకల్ పేట డబుల్ రోడ్డు ఏర్పాటు కోసం 4కోట్లు, రాజాపూర్ మంగపేట బ్రిడ్జి నిర్మాణం కోసం 3కోట్లు నిదులు మంజూరయ్యాయని వారు శుక్రవారం ఒకప్రకటన లో తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రాజాపూర్ మంగపేట బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం పట్ల కిష్టం పల్లె, రాజాపూర్ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మంథని అభివృద్ధి పదంలో దూసుకు పోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మంథని నియోజక వర్గం కేవలం శ్రీధర్ బాబు తోనే అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కొంటుపడిపోయిందని అన్నారు. కమాన్ పూర్ మండలానికి 7 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు నియోజకవర్గ ప్రజలు కమాన్ పూర్ మండల ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ చీకటి పాలనతో ఆర్థిక విధ్వంసం

**- లక్షల కోట్ల అప్పులు చేసి సొంత ఆస్తులు పెంచుకున్నారు సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



**కరీంనగర్ టౌన్, అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ గతంలో తెలంగాణను పాలించిన బిఆర్ఎస్ పార్టీ అవినీతి, బంధుప్రీతి, గడీలపాలనతో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని, బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని దివాలా తీయించి, అప్పుల కుప్పగా మార్చి సొంత ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. సగటు జీవి నెలకు 16000 సంపాదిస్తే అందులోంచి 7వేల రూపాయలు అప్పులు తీర్చడానికి వెళ్తే ఆ కుటుంబం పరిస్థితి ఏవిధంగా ఉంటుందో నెలకు ఏడు వేల కోట్ల రూపాయలు అప్పులకే వెళ్ళడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి అదే విధంగా ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఈ ఆర్థిక విధ్వంసానికి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నాడు ఉన్నటువంటి గంగుల కమలాకర్ సైతం బాద్యుడేనని అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వెళ్లి పోలీసు కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చి, కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు.గత ఏడాది క్రితం నిర్మించినటువంటి కేబుల్ బ్రిడ్జి మరియు జంక్షన్లు కమీషన్ల కక్కుర్తి వల్లే తొందరగా చెడిపోయాయని అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ ఎలా అవుతుందని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పలుమార్లు గత అయిదు సంవత్సరాలు గా బల్దియా లో జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ జరగాలని కోరాడని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దీనిపై ఎందుకు మాట్లాడుతలేడనీ నరేందర్ రెడ్డి అన్నారు. భూకబ్జాల రొచ్చులో బాధ్యులుగా ఉన్నటువంటి బిఆర్ఎస్ నాయకులును తీసుకొనిపోయి సిపికి కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. దొంగే దొంగా దొంగ అన్నట్లు గంగుల నిర్వాకం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు బిఆర్ఎస్ పాలనతో బేజారై పోయారని అవినీతి భూకబ్జాలతో ప్రజలను పరేషాన్ చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో జిల్లాను అభివృద్ధి వైపు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇన్ని రోజులు టిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలను కడిగి వేయడం కోసమే కాస్త సమయం పట్టిందని జిల్లాను ప్రణాళిక బద్ధంగా అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామన్నారు.బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు మేయర్ పై చేసిన ఆరోపణల పేపర్ క్లిప్పింగ్ లు, వీడియోలు నరేందర్ రెడ్డి మీడియా ముందు ప్రదర్శించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, జీడి రమేష్, కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, ఊరడి లత, మహాలక్ష్మి, హసీనా, తిరుమల, శిరీష్, వెంకట్ రెడ్డి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ మార్కెట్‌ను సందర్శించిన బ్రాంచ్ మేనేజర్..





**జమ్మికుంట అక్టోబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ, పరిధిలో గల మార్కెట్ యార్డ్, సీసీఐ కి నోటిఫైడ్ చేసి కేటాయించన జిన్నింగ్ మిల్లులను వరంగల్ సీసీఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎస్ దావే, జమ్మికుంట సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ తో కలిసి పరిశీలించారు.జిన్నింగ్ మిల్లుల యందు వెబ్రిడ్జి, ఫైర్ ఫైటింగ్ ఈక్వప్ మెంట్, ఇన్సూరెన్స్, అన్నీ సక్రమంగా ఉన్నాయా అని తనిఖీ చేయడం జరిగింది. అలాగే మార్కెటింగ్ శాఖ వారిచే సాఫ్ట్ వెర్ ఇన్స్టాలేషన్, మరియు కరీంనగర్ జిల్లా కలెక్టర్ చే (07) జిన్నింగ్ మిల్లులు నోటిఫైడ్ చేశారా అనిపరిశీలించారు. అదేవిదంగా రైతులు మీరు పండించిన పత్తిని ఇంటి వద్దనే ఎండ బెట్టి, శుభ్రపరిచి తేమ శాతం 8% నుండి 12% వచ్చే విధంగా ఉండాలి అని అన్నారు. పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి అమ్ముకోగలరని తెలిపినారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుక వచ్చే రైతులు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా దార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ తో అనుసంధానం చేసిన బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ తో అనుసంధానం ఉన్న మీ యొక్క సెల్ కి వచ్చే ఓటీపీ ఫోన్ మీ వెంట తప్పకుండ తీసుకొని రావాలని కోరారు. అతి త్వరలో సీసీఐ సెంటర్ కొనుగోలు కేంద్రాలని ప్రారంభం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం, మిల్లర్స్ అయిత శ్రీనివాస్, అర్తిదారులు, రైతులు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులకు గురి చేస్తే భయపడకుండా ఫోన్ చేయాలి




**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** మహిళలను విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తే భయపడకుండా షీ టీం లకు ఫోన్ చేయాలని షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ మల్లన్న షీ టీం వుమెన్ పి సి స్నేహలతలు అన్నారు. శుక్రవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, జూలపల్లిలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్, స్నేహలత, భరోసా కో ఆర్డినేటర్ అశ్రీత, భోరోసా సిబ్బంది అస్మా, మాదవి, ప్రిన్సిపల్ విశ్వ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం ఈవో పెద్దిరాజును బదిలీ

**అమరావతి,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** శ్రీశైలం దేవస్థానం ఈవో పెద్దిరాజును బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన్ను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. శ్రీశైలం ఆలయంలో అసిస్టెంట్ కమిషనర్‌గా ఉన్న ఇ.చంద్రశేఖర్‌రెడ్డిని దేవస్థానం ఇన్చార్జి ఈవోగా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. రెవెన్యూశాఖ నుంచి వచ్చిన పెద్దిరాజు డిప్యుటేషన్‌పై ఏడాదిగా శ్రీశైలం ఆలయ ఈవోగా పనిచేస్తున్నారు.

# పత్తి వ్యాపారుల మోసం రిమోట్ ద్వారా చలాకితనం





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామంలో రైతులు పట్టుకొని పోలీసులకు అప్పగించిండ్రు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అంబాల, పంగిడిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గత కొద్ది కాలంగా పత్తి కొనుగోలు చేస్తూ వ్యాపారం చేస్తున్నారు. ట్రాలీలో ఊర్లలో తిరుగుతూ పత్తి కొనుగోలు చేస్తూ మోసం చేస్తున్నారు. ఆ మోసం ఎట్లా ఉందంటే రైతు వంగపల్లి గ్రామానికి చెందిన కొలిపాక కుమారస్వామి అనే రైతు డబ్బులు అవసరానికి పండించిన పత్తిని అమ్మేందుకు సిద్ధపడ్డాడు. పత్తి కొనుగోలు చేసే ఈ యువకులకు ఇవాళ పత్తి అమ్ముతుండగా ఎలక్ట్రానిక్ కాంటాలో మోసాన్ని గమనించాడు. ఇదేంటని ప్రశ్నించి యువకుని జేబులు పరిశీలించగా అందులో రిమోట్ కార్ కి ఉంది. దానితో ఆపరేట్ చేయగా ఒక్కోసారి 10 కిలోలు మరోసారి 10 కిలోలు బరువు తగ్గడంతో మోసం చేస్తున్నారని గమనించిన రైతు పోలీసులకు సమాచారం అందించగా పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చారు. ఈ విషయాన్ని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరికృష్ణ తూనికలు మరియు కొలతల శాఖ జిల్లా అధికారి శ్రీలతకు సమాచారం అందించడంతో ఎలక్ట్రానిక్ కాంటతో ఎలా మోసం చేస్తున్నారో ప్రత్యక్షంగా మోసగాళ్లతో చేసి చూపించి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇద్దరి యువకులు పోలీసుల అదుపులో ఉన్నారు..

# భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు



**జమ్మికుంట అక్టోబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలంలోని నాగం పేట గ్రామంలో బిజెపి సభ్యత్వ సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జమ్మికుంట మాజీ జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద సభ్యత్వ నమోదు చేసిన రాజకీయ పార్టీ కేవలంబిజెపి పార్టీ అనివారు కొనియాడారు. 2024 సంవత్సరం సభ్యత్వానికి సంబంధించిన కరీంనగర్ జిల్లా ముందు స్థానం ఉందని వారు సందర్భంగా పేర్కొనడం జరిగింది. అందులో భాగంగా జమ్మికుంట మండలం కూడా ముందువరుసలో ఉండాలని కార్యకర్తలకు ఉద్దేశించివారుమాట్లాడారు.జమ్మికుంటమండలంలోని20 గ్రామపంచాయతీలో 38 బూతుల గాను ప్రతి బూతుకు 200 చొప్పున సభ్యత్వాలు నమోదు చేయవలసిందిగా ముఖ్య కార్యకర్తలకు ఆదేశించడం జరిగింది.ఈనెల 24 తారీకు వరకు అనుకున్న సభ్యత్వం చేరువ కావాలని వారు పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, మండల కన్వీనర్ పుల్లూరు ఈశ్వర్, యంగల లింగమూర్తి, రావుల సంపత్, కట్కూరి నరసింహారెడ్డి, నాగపురి విక్రమ్, నిమ్మల శంకర్, గాజుల తిరుపతి, కనబోయిన సమ్మయ్య, తోడి గణేష్, పుట్టాల మల్లేష్, గోవింద కొమురయ్య, మేడిపల్లి సమ్మయ్య, గుడ్ల రాజు మరియు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు తహసిల్దార్ కుమ్మక్కు

**- యు.వై.ఎఫ్. ఐ అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్**



**భూపాలపల్లి, అక్టోబర్ 18, (ది క్రైమ్ న్యూస్):** భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలో ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీలో భాగంగా ప్రతి నెల నెల బియ్యం పంపిణీ సక్రమంగా చేయడం లేదని, యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ అన్నారు. బియ్యం కోసం షాప్ కు వచ్చిన వారిని నెట్వర్క్ పనిచేయడం లేదు వేరే షాపుకు వెళ్లి తీసుకోమని అంటుంటారని, చేసేది ఏమి లేక వెనుతిరిగి పోతున్నారని, రేషన్ లబ్ధిదారులు తహసిల్దార్ కు తమ గోడు చెప్పిన కూడా ఆయన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వెనుక అంతర్యం ఏమిటని లబ్ధిదారులు కూడా ముక్కున వేలేసుకుంటున్నారు. పిడిఎస్ రైస్ దందా మండలంలో జోరుగా నడుస్తుంది. పేద ప్రజలకు అందాల్సిన బియ్యం పందికొక్కుల్లాగా డీలర్లు మరియు తహసిల్దార్ కుమ్మక్కై పేదల పొట్ట కొడుతున్నారని మండల ప్రజలు విచారం వ్యక్తం చేశారు. దీనికి అంతటికి కారణం స్థానిక తహసిల్దార్ సరిగ్గా పేదల పక్షాన స్పందించకపోవడమేనని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# పిల్లల సంరక్షణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి

**- ఐసిపిఎస్ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి, అక్టోబర్-18: ( ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ఉన్న పిల్లల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమగ్ర పిల్లల సంరక్షణ పథకం అమలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఉన్న అనాథ పిల్లలను పూర్తి స్థాయిలో గుర్తించాలని అన్నారు. దివ్యాంగులు, మానసిక వైకల్యం కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో ఉన్న సిసిఐ హెూమ్ లలో అనాథ పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాను 3 విభాగాలుగా విభజించాలని, పిల్లలకు ఎక్కడ ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించే విధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్ తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువు మానేసిన పిల్లలను గుర్తించి మరోసారి వారికి చదువును దగ్గర చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి పాసైన పిల్లలకు అడ్వాన్సుడ్ ట్రైనింగ్ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించి వెంటనే ఉపాధి కల్పించే అవకాశం కూడా ఉందని, దీని పట్ల ఆసక్తి కనబరిచిన వారి వివరాలు సేకరించి సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, డిసిపిఓ కమలాకర్, జిల్లా కోఆర్డినేటర్ అరుణ, ఎఫ్.ఆర్.ఓ స్వర్ణలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం...

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి
- మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించాలి
- జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న - కోటీ





**జమ్మికుంట అక్టోబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, మహిళా సంఘం సభ్యులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వరూప రాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం కోటి మంది మహిళలను కోటీశ్వరలను చేయడంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించినట్టు వెల్లడించారు. జమ్మికుంట పట్టణ పరిధిలో ఈ క్యాంటీన్ ను మరింత ముందుకు తీసుకెళ్లాలని మహిళా సంఘం సభ్యులకు సూచించారు. బ్యాంకు నిధులతో పాటు స్త్రీ నిధి మహిళా సంఘ సభ్యుల సెల్ఫ్ కాంట్రిబ్యూషన్ తో క్యాంటీన్లు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో హాస్పిటల్స్ కు సమీపాన ఉన్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో కస్టమర్లకు అన్ని రకాల సదుపాయాలతో.. నాణ్యత ప్రమాణాలు ఉన్న ఆహార పదార్థాలను అందించి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. మహిళా సంఘ సభ్యులకు గ్రూపుల వారీగా, వ్యక్తిగతంగా బ్యాంకర్ల సాయంతో నిధులను అందిస్తున్నట్టు వివరించారు. వ్యక్తిగతంగా రూ.2.25 నుంచి రూ. 3.5 లక్షల వరకు, గ్రూపుల వారీగా రూ. 40 లక్షల వరకు ఫండ్స్ ను అందించనున్నట్టు స్పష్టం చేశారు. గ్రూప్ యాక్టివిటీస్ లో భాగంగా ఫుడ్ ప్రాసెసింగ్, ఈవెంట్ మేనేజ్ మెంట్ వంటి వాటిని ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణంలో గ్రూప్ యాక్టివిటీస్-9, వ్యక్తిగతంగా ప్రోత్సాహం-15 టార్గెట్ ను నిర్దేశించుకున్నట్టు చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినట్టు వెల్లడించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ ... రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర సర్కారు మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడానికి రుణాలను అందిస్తున్నట్టు తెలిపారు. మహిళా సంఘాలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసే ఈ క్యాంటీన్ల ద్వారా ఆర్థికంగా నిలదుకపోవడంతో పాటు మరి కొంతమందికి ఉపాధి ఇచ్చే స్థాయికి మహిళా సంఘాలు ఎదుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మెప్మా జిల్లా కోఆర్డినేటర్ శ్రీవాణి, ఇన్ చార్జి టీఎంసీ మానస, డిపిఓ సతీష్ , కౌన్సిలర్ సాయిని రమ, జమ్మికుంట మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రోడ్డెక్కకముందే రైతు సమస్యలు పరిష్కరించాలి

## - మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**మానకొండూర్, (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గంలో ఈనెల 20వ తేదీ ఆదివారం నిర్వహించే అలైబలై కార్యక్రమానికై నాయకులతో చర్చించిన అనంతరం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా రైతుల సమస్యలను ఉద్దేశించి మాట్లాడుతూ....అకాల వర్షాలతో రైతులకు తీవ్ర పంట నష్టం వాటిలిందని, వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే చాలాచోట్ల ఇప్పటికీ వడ్ల కొనుగోలు ప్రారంభించలేదని స్థానిక ఎమ్మెల్యే తాను వచ్చేవరకు వడ్ల కొనుగోలు చేయవద్దని హూకుం జారీ చేస్తున్నాడని దీన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని,రైతులకు మౌలిక వసతులు కల్పించి వెంటనే డబ్బులు వచ్చే విధంగా ఏర్పాటు చేశామని కానీ ప్రస్తుత ప్రభుత్వం తమ పార్టీ వాళ్లు కారనే అక్కసుతో సొసైటీ చైర్మన్ లను బెదిరిస్తూ మానసిక ఇబ్బందులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మద్దతు ధర గతంలో ఉన్నదేనని కొత్తగా పెంచింది లేదని వడ్ల కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారుల వద్ద వడ్లను అమ్ముకుంటున్నారని "ఓడదాటేదాకా ఓడ మల్లప్ప -ఓడదాటినంక బోడ మల్లప్ప" అన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ ఇవ్వమంటున్నారని కొనుగోలు కేంద్రాలకు రైతులు సన్న వడ్లు అమ్మే పరిస్థితి లేదని సన్నవడ్ల ప్రస్తావన ఎక్కడ లేదు కాబట్టి రైతులు తమను అడగాలని కోరుతున్నారని కాబట్టి ఏ వడ్ల కైనా 500 బోనస్ ఇవ్వాలని తమ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే రైతులపై రాజకీయం చేయడం పక్కనపెట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులు రోడ్డెక్కకముందే రైతు సమస్యలు పరిష్కరించాలని కోరారు. నియోజకవర్గంలో దసరా పండుగ తరువాత నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ అలైబలై కార్యక్రమాన్ని ఈనెల 20 ఆదివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరాం ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎంపీ వినోద్ కుమార్, పాడి కౌశిక్ రెడ్డి మాజీ మంత్రి గంగుల కమలాకర్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొంటున్నారని కావున నియోజకవర్గంలోని 6 మండలాల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు స్థానిక జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఇల్లంతకుంట మండల జడ్పిటిసి సిద్ధం వేణు, తిమ్మాపూర్ ఎంపీపీ కేతిరెడ్డి వనితా దేవేందర్ రెడ్డి,వివిధ మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రెస్క్యూ పోటీల్లో విజేత ఆర్జీ.2,3, ఎపిఎ జట్టు








**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి 53వ జోనల్ స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీల్లో రామగుండం 2,3, ఎపిఎ బ్రిగెడ్ల జట్టు బెస్ట్ రెస్క్యూ రికవరీ లో అత్యంత ప్రతిభను ప్రదర్శించి, ఓ వరాల్ చాంపియన్ షిప్‌ను సాధించింది. అలాగే బెస్ట్ కెప్టెన్ షిప్ కూడా రామగుండం 2,3, ఎపిఎ జట్టు కైవసం చేసుకుంది. బుధ, గురువారం రెండు రోజులపాటు స్థానిక మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఆవరణలో జరిగిన పోటీల్లో 11 డివిజన్ల నుండి 6 జట్ల బ్రిగేడర్లు పాల్గొని తమతమ ప్రతిభలు ప్రదర్శించినప్పటికి బెస్ట్ కెప్టెన్ షిప్ ను డివిజన్ 2,3, ఎపిఎ జట్టు కెప్టెన్ అనీల్ కూమార్ కైవసం చేసుకున్నారు. బెస్ట్ రెస్క్యూ రీకరీ స్థానాన్ని కూడా ఇదే జట్టు సాదించుకుంది. ఇక రెండవ స్థానంలో కెప్టెన్ షిప్ భూపాల్ పల్లి జట్టు పూర్ణ చందర్ నిలిచారు. ఓ వరాల్ గా రెండవ స్థానంలో భూపాల్ పల్లి జట్టు, మూడవ స్థానంలో బెల్లంపల్లి జట్టు నిలిచాయి. ఇక విజేతలు ముఖ్య అతిథి డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ల చేతుల మీదగా బహుమతులు అందుకున్నారు.

## ఉచిత ఇసుక విధానంలో మార్పులు

**అమరావతి,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** ఏపీలో ఉచిత ఇసుక విధానంలో మార్పులు చేస్తూ గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్‌మీనా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక అవసరాలకు రీచ్‌ల నుంచి గతంలో ఎడ్లబండ్ల ద్వారానే ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతి ఉండేది. ప్రస్తుతం రీచ్‌ల నుంచి ఎడ్లబండ్లతో పాటు ట్రాక్టర్లలో కూడా ఇసుక తీసుకెళ్లేందుకు అనుతిస్తూ ప్రభుత్వం ఇసుక విధానంలో మార్పులు చేసింది. ఉచిత ఇసుకపై సమీక్షించిన సీఎం చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల పొట్టకొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంట్రాక్టర్లతో యాజమాన్యం కుమ్మక్కు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**రామగిరి,(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట కొడుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శుక్రవారం సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా పంచుతున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం ఎంత మంది కార్మికులకు ఎన్ని డబ్బులు పంచారో వెల్లడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ రూ. 5 వేల చొప్పున లాభాల వాటా పంచితే ఇప్పటి వరకు ఆర్జీ-2 పరిధిలోని సుశీ హైటెక్ కార్మికులకు, ఆర్జీ-3 పరిధిలోని జెన్కో కార్మికులకు ఎందుకు అందలేదని ఆయన ప్రశ్నించారు. యాజమాన్యం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రతి ఓబీ కంపనీ ఎన్ని నెలు కాంట్రాక్ట్ నిర్వహిస్తే అన్ని నెలలకు గాను నెలకు ఒక మాస్టర్ చొప్పున కార్మికులకు వేతనం చెల్లించడం ఆనవాయితీ కాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కంపనీ సుశీ హైటెక్ ఆర్జీ-2లో సుమారు 700 మంది కార్మికులకు 36 రోజుల వేతనం ఎగవేసిన ఇక్కడి ప్రజా ప్రతినిధులు ఎందుకు మిన్నకుండిపోయారు ఆయన ప్రశ్నించారు. మరోవైపు సుశీ హైటెక్, ఇన్‌ఫ్రా, వీ9 పేరుతో కోమటిరెడ్డి కుటుంబం సింగరేణిని హస్తగతం చేసుకోవాలని కుట్ర చేస్తుంటే ఇక్కడి మంత్రి వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. రామగుండం ఎమ్మెల్యే కొంత వరకు కార్మికుల పక్షాన ప్రయత్నం చేయగా ఆయనకు ఇక్కడి మంత్రి కళ్లెం వేసినట్లు తెలిసిందన్నారు. సుశీ కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయంగా రావలసిన 36 రోజుల వేతనాన్ని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఇప్పించాలని అదేవిధంగా యాజమాన్యం బేషరతుగా అందరికీ రూ. 5 వేల లాభాల వాటా చెల్లించి లెక్కలు వెల్లడి చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యానారాయణ గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు తగరం శంకర్‌లాల్, దేవ శ్రీనివాస్, బుర్ర శంకర్‌గౌడ్, గాజుల ప్రసాద్, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, సైండ్ల సత్యం, కాట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి పత్రం

## - డిజెఎఫ్ జిల్లా కమిటీ అందజేత



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** అక్రిడేషన్తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్లు లేదా ఇంటి స్థలం ఇవ్వాలని పెద్దపల్లి జిల్లా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్ మాట్లాడుతూ ఎటువంటి జీతభత్యాలు లేకుండా ఏక్కడ సమస్య ఉంటే అక్కడ మేమున్నామంటూ పరుగులు తీసె విలేకరులకు ప్రభుత్వం తగు గౌరవాన్ని అందించాలని ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను అందించాలని వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా డీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేంత వరకు ఈ కార్యక్రమాలను చేపడుతుందని కచ్చితంగా ఇళ్ల పట్టాలను సాధించే వరకు పోరాడుతామని డిజెఫ్ తరఫున ప్రతి ఒక్క జర్నలిస్ట్ వర్కింగ్ జర్నలిస్టుకి అన్ని రకాల ప్రతిఫలాలను పొందే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మహంకాళి సంపత్, సెక్రటరీ జాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడిపల్లి శ్రీనివాస్, సమన్వయ కమిటీ చైర్మన్ తాంద్ర శ్రీనివాస్, వైస్ చైర్మన్ చాట్ల ఆశాద్రి, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన ఉమెన్ కమిషన్ మెంబర్లు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలంలోని పలు అంగన్వాడి సెంటర్లను మహిళా కమిషన్ సభ్యురాలు తనిఖీ చేశారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో అంగన్వాడీ సెంటర్లను శుక్రవారం ఉమెన్ కమిషన్ మెంబర్లు కటారి రేవతి, సుధాలక్ష్మి లు తనిఖీ చేశారు. పాఠశాలల్లోని సౌకర్యాల వివరాలు తెలుసుకున్నారు. వీరి వెంట సూపెర్వైజరు అనిత, అంగన్వాడీ టీచర్లు తిరుపతమ్మ, చంద్రకళ లు వున్నారు.

# వద్దురా నాయన ఉచిత చేప పిల్లలు

- ఉచిత చేప పిల్లలను వాపస్ పంపిన మత్స్యకారులు
- కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేయాలి
- దోమ పిల్లలు లాంటి చేప పిల్లలు పంపిణీ చేస్తున్నారు
- జిల్లా మత్స్య శాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం మండలంలో శుక్రవారం ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడానికి వచ్చిన డిసిఎం వ్యాన్ ను మత్స్యకారులంతా కలిసి చేప పిల్లల సైజు చూసి చిన్న పిల్లలు ఉండటంతో వాపస్ పంపించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ అసలు కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని జూన్ జూలైలో రావలసిన చేప పిల్లలు అక్టోబర్ నెల అందించడం చాలా సిగ్గుచేటు అన్నారు దీనికి తోడుగా కాంట్రాక్టర్లు అలుసుగా తీసుకొని చిన్న పిల్లలు తీసుకువచ్చి మత్స్యకారులకు జీవనోపాధిని కోల్పోయేలా చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మత్స్య శాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ. ఉచిత చేపలని చెప్పి దోమ లాంటి చేప పిల్లల్ని తీసుకువచ్చి మత్స్యకారులకు పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు మోసం చేస్తూ మత్స్యకారులకు జీవనోపాధిని కోల్పోయేలా చేస్తున్నారని, ప్రభుత్వ నిర్ణయించిన పిల్లల సైజు 35-40 ఎం ఎం పొడవు ఉండాల్సిన పిల్లలు 20 ఎం ఎం కూడా ఉండట్లేదని అలాగే సైజులో మోసం కొలతలలో మోసం చేస్తూ కాంట్రాక్టర్లు మత్స్యకారులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి జె.భాస్కర్ నాయక్,జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ లు, శ్రీకాంత్, పెద్దపల్లి సుజాత పోషం , వీరస్వామి,క్రాంతి, తాళ్ళ తిరుపతి, పి.మొండయ్య, వివిధ గ్రామాల మత్స్య శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కమీషన్ల కక్కుర్తి దారుల విమర్శలకు విలువ లేదు : ఎంపి చామల

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే మూసీపై భారాస విష ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం కమీషన్లకు అలవాటు పడినవారు అలానే ఆలోచిస్తున్నారని వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో భారాస రూ.7లక్షల కోట్ల అప్పు చేసిందని.. ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్పారు. మూసీ సుందరీకరణపై వాస్తవాలను కప్పిపుచ్చి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు భారాస నేతలు సమాధానం ఇవ్వడం లేదన్నారు.

# మంథని నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ సీఆర్ఆర్ నిధులు

**- నూతన రోడ్లకు 25 కోట్లు నిధులు మంజూరు**

**- తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** మంథని, కమాన్ పూర్, కాటారం మండలాల గ్రామస్తులు నూతన రోడ్లకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. మంథని నియోజక వర్గంలోని, పిడబ్ల్యూడి రోడ్ టు ఎల్ మడుగు వయ ఖానాపూర్, కమాన్ పూర్ టు పెంచికల్ పేట, రాజాపూర్ టు మంగపేట (కమాన్ పూర్), దామెర కుంట టు మానేరు (అరేంద), ఒడిపిలపంచ టు గూడూరు, గుంద్రాత్ పల్లి టు ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్, పిడబ్ల్యూడి టు ధన్వాడ వయ బూడిది పల్లి (సీఆర్ఆర్) కింద 25 కోట్ల నిధులు మంజూరు చేయగా పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామం వద్ద పిడబ్ల్యూడి పవడ్ రోడ్ నుండి ఎల్ మడుగు వరకు వయా ఖానాపూర్ 5 కిలోమీటర్ల రోడ్డు వెడల్పు కొరకు 7 కోట్ల నిధులు అలాగే కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ నుండి పెంచికల్ పేట వరకు రోడ్డు వెడల్పు మూడు కిలోమీటర్లకు 4 కోట్ల నిధులు, రాజాపూర్ బ్రిడ్జి %ద% రోడ్డు కోసం రాజాపూర్ నుండి మంగపేట (కమాన్ పూర్) వరకు 3 కోట్ల ఐదు లక్షలు నిధులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం లోని ఓడిపిలవంచ గ్రామంలో ఒడిపిల వంచ నుండి గూడూరు వరకు రోడ్డు కొరకు 2.5 కిలోమీటర్లకు 3 కోట్ల నిధులు,గుంద్రాత్ పల్లి గ్రామం నుండి గుంద్రాత్ పల్లి నుండి ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్ 2 కిలోమీటర్లు 2 కోట్ల నిధులు,పిడబ్ల్యూడి రోడ్డు టీవో దామరకుంట నుండి మానేరు (ఆరేంద) వరకు 2 కిలోమీటర్లు 2 కోట్లు నిధులు, పిడబ్ల్యూడి రోడ్డు నుండి ధన్వాడ గ్రామం వయా బూడిది పల్లి వరకు 3.7 కిలోమీటర్ల రోడ్డు 3 కోట్ల 95 లక్షలు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరగా తెలంగాణ ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో ఈ రోజు సీఆర్ఆర్ నుండి మంథని నియోజకవర్గానికి 25 కోట్ల రూపాయల నిధులు పై రోడ్డుకు మంజూరు కావడం జరిగింది. మంథని, కమాన్ పూర్ , కాటారం మండలాలకు రోడ్లకు నిధులు మంజూరుకు కృషిచేసిన మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకీ మంథని, కమాన్ పూర్,కాటారం మండల ఖానాపూర్, పెంచికల్ పేట, కమాన్పూర్, రాజాపూర్, దామెర కుంట, గుంద్రత్ పల్లి, ఒడిపిలవంచ, గూడూరు,ధన్వాడ ఇతర గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దోపిడీకి మారుపేరు బిఆర్ఎస్, కాంగ్రెస్ అంటే అభివృద్ధి

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**మానకొండూర్(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన 150 మెట్రిక్ టన్నుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.... గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని ఒకేసారి కాకుండా విడుతల వారీగా మాఫీ చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేసిందని ఇది జీర్ణించుకోని ప్రతిపక్ష నాయకులు గగ్గోలు పెడుతున్నారని 10 సంవత్సరాల కాలంలో మీరు రైతులను ఏ విధంగా ఆదుకున్నారో, మీరు చేసిన అప్పు ఎంతో ప్రజలకు చెప్పే ముఖం లేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. చెరువులు, కాకతీయ కాలువలు, మిషన్ భగీరథ పేరు మీద ప్రజలను మోసం చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన చేస్తుంటే ఓర్వలేక పోతున్నారని అన్నారు. తాను ఈ మండలానికి చెందిన వాడినేనని తనపైన ఆరోపణలు చేసే ముందు సంబంధిత అధికారుల వద్ద పూర్తి వివరాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. తాను 23 సంవత్సరాలు నుండి రాజకీయంలో ఉంటూ ప్రజల కష్ట నష్టాలు తెలుసుకొని ఎంతోమందికి ఉచితంగా వైద్యాన్ని అందించానని ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 16వేల డీఎస్సీ పోస్టులు, 16 వందల ఏఈ పోస్టులు, 30 వేల మంది టీచర్ల పోస్టులు ఏర్పరచామని, నెల రోజుల్లో గ్రూప్ 1 పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని, దోపిడీకి మారుపేరు టీఆర్ఎస్, కాంగ్రెస్ అంటే అభివృద్ధి అని పేద ప్రజల కోసం, రైతుల కోసం, నిరుద్యోగుల కోసం ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాటిల్ల గంగిపల్లి గ్రామ అభివృద్ధి కోసం చెంజర్ల నుండి గంగిపల్లి మీదుగా పచ్చునూరు వరకు రహదారి ఏర్పాటు చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నల్ల గోవిందరెడ్డి సహకార సంఘం డైరెక్టర్లు కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు సొసైటీ పరిధిలోని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో గురుకులాలకే పెద్ద పీఠ

**- విద్యార్థులకు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి - విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ - పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, మరియు మైనారిటీ సంక్షేమ వసతి గృహాన్ని అకస్మికతంగా తనిఖీ చేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి, హాస్టళ్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకుని పాఠశాలలోని, సదుపాయాల, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్న, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న లిపాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే "హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను మందలించారు, సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, బిజ్జల అనిల్, ముఖ్య నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. - లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ తొర్రూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు మంజూరైన 24,02,784 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకు పోతుందన్నారు, నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయంత హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చెల్లిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంటలి మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, బిసి సెల్ శ్రీనివాస్, మైనారిటీ సెల్ జానీ, వెంకన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సమ్మయ్య, సంతోష్, రవి, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.





# భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి ఆర్జి 2, ఆర్జి 3, ఎన్టిపిసి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ సింగరేణి ఆర్జి 1, ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలోని పెండింగ్ భూ సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్జి 3 పరిధిలో ఉన్న రామగిరి మండలం, బుధవారం పేట గ్రామంలో సేకరించాల్సిన 88 ఎకరాల 20 గుంటల భూమికి సంబంధించి రైతులకు పరిహారం విషయంలో ఏదైనా సమస్య, ఇబ్బంది ఉన్నా, సర్వే సమయంలో ఏదైనా రైతు వివరాలు, భూమిలో చెట్లు స్ట్రక్చర్ వివరాలు రానిపక్షంలో సంబంధిత దరఖాస్తులు సమర్పించడానికి అవకాశంఉందని అన్నారు. పెద్దంపేట గ్రామంలో పెండింగ్ ఉన్న 1 ఎకరం 12 గుంటల భూమి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో కలెక్టరేట్ జి విభాగం సూపరింటెండెంట్ సునీత, సింగరేణి ఆర్జి 3 జనరల్ మేనేజర్ నారాయణ, ఆర్జి 2 జనరల్ మేనేజర్ సునీత, రామగిరి తహసిల్దార్ రామ్ చరణ్, రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ తరహాలో ఆర్‌బిఐ తీరు ఉండదు: గవర్నర్

**ముంబయి,అక్టోబర్18 (ది క్రైమ్ న్యూస్):** పోలీసుల మాదిరిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవహరించదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. తమకుంటూ పరిమితులు ఉన్నాయని అన్నారు. కానీ, ఫైనాన్షియల్ మార్కెట్‌పై మాత్రం గట్టి నిఘా ఉంచడంతోపాటు అవసరమైనప్పుడు నియంత్రణ చర్యలు తీసుకుంటున్నాం. నవీ ఫిన్‌సర్వ్ లిమిటెడ్ సహా నాలుగు సంస్థలు రుణాలు మంజూరు చేయకుండా ఆంక్షలు విధించిన మరుసటి రోజు ఆర్బీఐ చీఫ్ ఈ విధంగా వ్యాఖ్యానించారు. ఫ్లిప్‌కార్ట్ వ్యవస్థాపకుల్లో ఒకరైన సచిన్ బన్సల్‌కు చెందిన నవీ ఫిన్‌సర్వ్ లిమిటెడ్‌తో సహా నాలుగు నాన్‌-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలపై ఆర్‌బీఐ ఆంక్షలు విధించింది. అక్టోబర్ 21 నుంచి కొత్త రుణాలను మంజూరు, పంపిణీ చేయొద్దని ఆదేశించింది. వెయిటెడ్ యావరేజ్ లెండింగ్ రేట్ ఎక్కువగా ఉండటం, వడ్డీరేట్లు పరిమితికి మించి అధికంగా వసూలు చేస్తున్నాయని గమనించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది.

# ముందు డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

**మూసీ సుందరీకరణపై కిషన్ రెడ్డి వ్యాఖ్య**

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకుండా మూసీ సుందరీకరణ జరగదని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలోని 30 శాతం జనాభా హైదరాబాద్‌లోనే ఉందన్నారు. మూసీ సుందరీకరణను ఎవరూ వ్యతిరేకించడం లేదని స్పష్టంచేశారు. ఇప్పుడున్న మూసీకి రెండువైపులా రిటైనింగ్ వాల్‌ను నిర్మించి అభివృద్ధి చేయవచ్చని సూచించారు. 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న పేదల ఇళ్లను కూల్చవద్దని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ అంబ్రాకేఫ్ ఎక్స్ రోడ్‌లో స్థానిక ఎమ్మెల్యే గోపాల్‌తో కలిసి 'సేవరేజ్ లైన్'ను కిషన్ రెడ్డి ప్రారంభించారు. 'మూసీ సుందరీకరణ పనులు చేయండి.. మూసీ పక్కన ముఖ్యమంత్రి ఇల్లు కట్టండి' మాకేమీ అభ్యంతరం లేదని ఎద్దేవా చేశారు. కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం.. రూ.25వేలు ఇస్తాం.. ఖాళీ చేయమనడం న్యాయం కాదని హితవు పలికారు. స్థానిక ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చని సూచించారు.

# ఆసక్తికరంగా మారుతున్న వయనాడ్

**ప్రియాంకపై పోటీకి ఖుష్బూను దింపే యోచనలో బిజెపి**



**తిరువనంతపురం,అక్టోబర్18 (ది క్రైమ్ న్యూస్):** కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పై నటి ఖుష్బూ ను పోటీకి దింపాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. కేరళలోని వాయనాడ్‌తోపాటు, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి కూడా పోటీచేసి రెండ చోట్ల విజయం సాధించారు. దాంతో వాయనాడ్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. దాంతో వాయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ నుంచి ప్రియాంకాగాంధీని బరిలో దింపాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రియాంకాగాంధీపై నటి కుష్బూ సుందర్‌ను బరిలో దింపాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై కుష్బూ సుందర్ స్పందించారు. ఎన్నికల వేళ ఇలాంటి పుకార్లు సహజంగా ఉంటాయన్నారు. ఇది కూడా పుకారే అని చెప్పారు. అయితే ఒకవేళ పార్టీ ఆదేశిస్తే తాను ప్రియాంకాగాంధీపై పోటీ చేయడానికి సిద్ధమేనని తెలిపారు. కాగా వాయనాడ్ ఉప ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరగనుంది. ఎందుకంటే అక్కడి నుంచి కమ్యూనిస్టు పార్టీ కూడా బలమైన అభ్యర్థిని బరిలో దించింది. తమ అభ్యర్థి సత్యన్ మొకేరి బరిలో దిగుతారని ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. కాగా వాయనాడ్ లోక్‌సభ స్థానానికి నవంబర్ 13న ఉప ఎన్నిక జరగనుంది. నవంబర్ 23న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్లతోపాటే ఓట్లను లెక్కించి ఫలితాన్ని వెల్లడించనున్నారు.

# స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్ భారీ విరాళం

## - వందకోట్ల చెక్కును స్వయంగా అందించిన ఆదానీ
## - హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను కలిసి అందచేత

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిశోర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ వర్సిటీకి శంకుస్థాపన చేశారు. దీనికి మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి



ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం దీనికోసం వందకోట్లు కేటాయించింది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీ నేతృత్వంలో ఓ ప్రతినిధులు బృందం శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకుంది. తెలంగాణలో స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి రూ. 100 కోట్లను విరాళంగా ఇచ్చారు. దానికి సంబంధించిన చెక్కును అదానీ సిఎం రేవంత్ రెడ్డికి స్వయంగా అందజేశారు. లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్ అడ్మిషన్ పక్రియ పూర్తైంది. టీచింగ్ సైతం నడుస్తోంది. ఈ సందర్భాంగా తెలంగాణ సీఎం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'అదానీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ శ్రీ గౌతమ్ అదాని గారు మర్యాదపూర్వకంగా కలిశారు. అదానీ ఫౌండేషన్ నుంచి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ.100కోట్ల విరాళం చెక్కు రూపంలో అందజేశారు.' అని ముఖ్యమంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు.

# రానున్న 48 గంటల్లో బంగాళఖాతంలో అల్పపీడనం వాతావరణ వాఖ హెచ్చరిక..



**విశాఖపట్టణం,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న వేళ మరో రెండు రోజుల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ఈ అల్పపీడనం రానున్న 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. దీంతో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు... మరికొన్ని ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మధ్య బంగాళాఖాతం, అండమాన్-నికోబార్ దీవుల సమీపంలో ఈ నెల 20వ తేదీన ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని వివరించింది. ఇది మరో 48 గంటల్లో తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఇది మయన్మార్, థాయిలాండ్ మీదుగా మధ్య అండమాన్‌లోకి ప్రవేశించ నుందని వివరించింది. అనంతరం గల్ఫ్ ఆఫ్ మార్టబాన్, అరకాన్ కోస్ట్ గుండా వెళ్లనుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ అల్పపీడన ద్రోణి తీవ్ర తుపాను మారి.. బంగాళాఖాతం మధ్య నుంచి వాయువ్య దిశగా పయనిస్తుందంది. ఇది తిరిగి అక్టోబర్ 22 తెల్లవారుజాము వరకు తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం లేకపోలేదని వాతావరణ శాఖ పేర్కొంది. ఇది అక్టోబర్ 23వ తేదీ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తీరానికి చేరే అవకాశం ఉందని.. అయితే, దీని ప్రభావం అధికా శాతం సముద్రంలోనే కొనసాగుతుందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఇక ఇది 24వ తేదీ నాటికి వాయుగుండంగా మారవచ్చునని చెప్పంది. అయితే ఇది తీవ్ర తుపానుగా మారుతుందా? అనేది ప్రస్తుతం అంచనా అయితే వేయలేమని పేర్కొంది. ఒక వేళ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర తుపానుగా మారితే మాత్రం ఈ సీజన్‌లో ఇది తొలి తుపాను అవుతుందని పేర్కొంది. ఈ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, మయన్మార్ తీర ప్రాంత జిల్లాలపై ప్రభావం అధికంగా చూపే అవకాశముందంది. ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురవచ్చునని వివరించింది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరికలు జారీ చేసింది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించింది. అయితే అండమాన్ నికోబార్ తీరంలో ఏర్పడే అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

# శ్రీశైలానికి భారీగా వరదనీరు

## ఒక్కగేటు ఎత్తి నీటి విడుదల

**నంద్యాల,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):**ఎగువన కురుస్తున్న వర్షాలకు శ్రీశైలానికి జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. శుక్రవారం ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. ఒక క్రస్టు గేటు 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నిండా నీళ్లు, గేట్లు ఎత్తడంతో దిగువకు వస్తున్న నీళ్లతో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు కనుల విందు చేస్తుంది. శ్రీశైలం ప్రాజక్టు పరిసర ప్రాంతాల్లో ప్రకృతి అందాలను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతున్న వరద నీటితో ఇన్ ఫ్లో పెరిగింది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 93వేల 270 క్యూసెక్కులుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయినీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.50 అడుగులకు చేరింది. ప్రాజక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 212.9198 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల్లోరెండింటిలోనూ విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. గేట్ల ద్వారా ఔట్ ఫ్లో 95వేల 626 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు అధికారులు.

# వయనాడ్‌లో రంగంలోకి సిపిఐ అభ్యర్థి

## ప్రియాంకపై పోటీ పడనున్న సత్యన్ మోకెరి

**తిరువనంతపురం,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** వయనాడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయనున్న ప్రియాంక గాంధీ పై సిపిఐ అభ్యర్థిని నిలపనుంది. కేరళలోని వాయనాడ్ నుంచి ప్రియాంక పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. వామపక్షాలు సీనియర్ సిపిఐ నాయకుడు, మాజీ శాసనసభ్యుడు సత్యన్ మోకెరి(70)ని పోటీకి నిలబెట్టింది. రాహుల్ గాంధీ తన వాయనాడ్ సీటును ఖాళీ చేయడంతో ఆ సీటుకు ఇప్పుడు ఉపఎన్నిక జరుగబోతున్నది. అయితే గమనించాల్సిన విశేషమేమిటంటే ఇది ప్రియాంక గాంధీ తొలిసారి పోటీ చేస్తున్న ఎన్నికల ఘట్టం. సిపిఐ స్టేట్ కౌన్సిల్ గురువారం సమావేశమై సత్యన్ మోకెరి విషయంలో నిర్ణయం తీసుకుంది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బినయ్ విశ్వం మాట్లాడుతూ ' మోకెరి పూర్తి స్థాయిలో పోటీపడతారు. ఆయన దేశంలో జరిగిన అనేక రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. మేము సీనియర్ రైతు నాయకుడిని ఎల్ డిఎఫ్ అభ్యర్థిగా వాయనాడ్ నుంచి నిలబెడుతున్నాము' అన్నారు.మోకెరి ప్రస్తుతం ఆల్ ఇండియా కిసాన్ సభకు జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. అది సిపిఐ రైతు విభాగం. పైగా మోకెరి కొజికోడ్ జిల్లాకు చెందిన స్థానిక వాసి. ఆయన 1987 నుంచి 2001 వరకు మూడుసార్లు శాసనసభ్యుడిగా పనిచేశారు. ఆయన నందపురం అసెంబ్లీ సీటు కు ప్రాతినిధ్యం వహించారు. మోకెరి పార్టీ విద్యార్థి విభాగం 'ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్' నుంచి పార్టీలో చేరారు. ఆయన 'స్టేట్ అగ్రికల్చరల్ డెట్ రిలీఫ్ కమిషన్' సభ్యుడిగా కూడా పనిచేశారు. మోకెరి 2014లో కూడా వాయనాడ్ నుంచి లోక్ సభకు పోటీ చేశారు. నాడు ఆయన కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీ ఎం.ఐ. షానవాస్ చేతిలో 20870 ఓట్ల తేడాతో ఓడిపోయారు.ఆయన తన ప్రచారం శనివారం నుంచి కొనసాగిస్తానన్నారు. 'వాయనాడ్ ప్రజలు ఎల్లప్పుడూ వామపక్ష ఉద్యమానికి తోడుగా నిలబడ్డారు. మేము రాజకీయ విధానంలోనే ఓటర్ల వద్దకు వెళ్లి ఓట్లడుగుతాము' అన్నారు.

# ఆప్ నేత సత్యేంద్ర జైన్‌కు భారీ ఉరట

## రెండేళ్ల తరవాత ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** ఆప్ సీనియర్ నేత, దిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కు భారీ ఊరట లభించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన రెండేళ్ల తర్వాత బెయిల్ వచ్చింది. శుక్రవారం దిల్లీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోల్‌కతాకు చెందిన ఓ కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 మే 30న సత్యేందర్ జైన్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు.. షెల్ కంపెనీల నుంచి సుమారు రూ.4.81 కోట్ల వరకు ముట్టినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికారులు.. ఈ హవాలా కేసును దర్యాప్తు చేశారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో వైద్య కారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తిహాడ్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే.. దిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్ నేతలు కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్ వంటి ముఖ్య నేతలు కొన్ని నెలల పాటు జైలులో ఉండగా.. ఇటీవల వారికి ఊరట లభించిన సంగతి తెలిసిందే. దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు గత నెల సుప్రీంకోర్టు (÷ూబూస॥ప॥ అనీబీసబి) బెయిల్ మంజూరు చేయగా.. దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహాడ్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఇదే కేసులో 17 నెలల పాటు జైల్లో ఉన్న దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియాకు కూడా కొద్దినెలల క్రితం బెయిల్ లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేందర్ జైన్‌కు బెయిల్ రావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# బండి సంజయ్‌తో గ్రూప్-1 అభ్యర్థుల భేటీ

## తమకు అండగా నిలవాలని వినతి

**కరీంనగర్,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** గ్రూప్-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని ఆందోళనకు దిగిన అభ్యర్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అభ్యర్థులు పలువురు కరీంనగర్‌లోని బండి సంజయ్ నివాసానికి వెళ్లి కలుసుకున్నారు. మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయడంలో తమకు సాయం చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రూప్స్ అభ్యర్థుల ఆందోళనకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గ్రూప్-1



అభ్యర్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణమని బండి సంజయ్ అన్నారు. న్యాయం కోరితే రక్తం కళ్లజూస్తారా అని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు జీవో 29 గొడ్డలి పెట్టు అని ఆయన వ్యాఖ్యానించారు. గ్రూప్ ? 1 అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ -1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అశోక్ నగర్ నుంచి ఉద్యమం తెలంగాణ అంతా వ్యాపిస్తుందని హెచ్చరించారు. సమస్య తీవ్రం కాకముందే ప్రభుత్వం దిగిరావాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వంఅదేశాల మేరకు అశోక్ నగర్ వెళ్లి గ్రూప్-1 అభ్యర్థులను కలుసుకుంటానని చెప్పారు.

# ఇప్పటికైనా వాస్తవాలు రాయండి

## తన న్యాయ పోరాటం ఆగదన్న లోకేశ్



**విశాఖపట్నం,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** జగన్‌కుచెందిన సాక్షి మీడియా ఇప్పటికైనా వాస్తవాలు ప్రజలకు చెప్పాలని కోరుతున్నామని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. సాక్షి పత్రిక 2019లో తన పైన తప్పుడు రాతలు రాశారని మండిపడ్డారు. రూ. 75 కోట్ల పరువు నష్టం దావా వేశానని అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విశాఖ కోర్టుకు హాజరయ్యారు. ప్రజలపై భారంపడేలా ప్రభుత్వ వాహనాలు.. ఎకామిడేషన్ గాని వినియోగించలేదని చెప్పారు. తమకు ప్రజలు అవకాశం ఇచ్చారని.. ప్రజల భవిష్యత్తు కోసం పనిచేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. తాము ప్రజా అవసరాల కోసమే వాటిని వినియోగించామని.. తమ సొంతం అవసరాలకు వేటిని వినియోగించుకోలేదని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. తమ పోరాటం ఇకపైనా కొనసాగుతుందని.. న్యాయపోరాటంలో విజయం సాధిస్తామనే నమ్మకం తమకు ఉందని అన్నారు. సాక్షిలో ఇప్పటికీ మార్పు రాలేదన్నారు. గతంలో తమపైన చేసిన ఒక్క ఆరోపణ కూడా నిరూపించలేకపోయారని అన్నారు. తప్పుడు రాతలు రాస్తే తాము వదిలిపెట్టమని హెచ్చరించారు. ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేస్తే తాము కేసులు పెడతామని వార్నింగ్ ఇచ్చారు.. దుష్ప్రచారం చేయొద్దని.. అదే విజయవాడ వరదల సమయంలో జరిగిందని అన్నారు. చట్టాలు ఉల్లంఘించిన వారిపైన రెడ్ బుక్ పనిచేస్తుందని మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. పార్టీలో చిన్న చిన్న సమస్యలు ఉంటాయని.. మాదొక పెద్ద కుటుంబం చిన్న చిన్నసమస్యలుంటే వాటిని మాట్లాడుకుని సరి చేసుకుంటాం. టీసీఎస్ గేమ్ చేంజర్?గా మారుతుంది. వంద రోజులు లోపు కొబ్బరికాయ కొడతాం. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కూటమి ప్రభుత్వం ఉన్నంతవరకు ప్రవేటికరణ జరగదు. రూ. 500 కోట్లతో ఒక వ్యక్తి ప్యాలెస్ కట్టుకున్నారు .. దానిని ఏం చేయమంటారు చెప్పండి.. హైకోర్టు బెంచ్ కర్నూల్‌లో ఏర్పాటు చేస్తామని గతంలో చెప్పాం అది చేస్తాం. విశాఖపట్నంలో ప్రతిపాదన మొదటిసారి వచ్చింది. అన్ని శాఖలను స్టీమ్ లైన్ చేయడానికి ఎకనామిక్ బోర్డ్ ఏర్పాటు చేస్తున్నాం.. రీజనల్ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేస్తాం... మేము ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం.. మాకు కొంత సమయం ఇవ్వాలి' అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# 21న పోలీసు అమలరుల సంస్మరణ

## అమరుల ఉత్సవాలకు ముఖ్యమంత్రి రాక: డిజిపి



**విజయవాడ,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):** అక్టోబర్ 21న పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహిస్తున్నామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు పేర్కొన్నారు. అక్టోబర్ 21 నుండి 31 వరకు పదిరోజులు సంస్మరణ దినోత్సవాలు జరుపుతున్నామని ఆయన తెలిపారు. 31న జాతీయ ఐక్యత దినం వరకు జరుపుతామన్నారు. 21న అమరులకు నివాళులు అర్పిస్తామని, దేశంలో అమరులైన అందరి పేర్లు చదువుతామన్నారు. అమరుల కుటుంబాలను సీనియర్లు అధికారులతో పరామర్శించే కార్యక్రమం ఉంటుందన్నారు. స్కూల్స్‌లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం చేపడతామన్నారు. వ్యాసరచన, వకృత్వం పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. రక్త దాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు చేపడతామని డీజీపీ వెల్లడించారు. పోలీసు ఆరోగ్య భద్రత సంక్షేమం కార్యక్రమం 1999లో ప్రారంభం అయిందన్నారు. ఒక్కరికోసం అందరూ అందరికోసం ఒక్కరూ అనే స్ఫూర్తితో ప్రతి నెల కొంత సాయం చేయడం ద్వారా చేపడుతున్నామన్నారు. రుణాలు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. బీమా, ఎక్స్‌గ్రేషియా అందించే ఏర్పాటు చేస్తామన్నారు. నిలిచిపోయిన గ్రూప్ ఇన్సూరెన్స్‌ను పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఎ÷-లాగ్ ఫండ్‌ను విద్యార్థుల స్కాలర్ షిప్ అందిస్తున్నామన్నారు. సర్వీస్ హోంగార్డ్ మరణిస్తే ఎక్స్‌గ్రేషియా అందిస్తామని డీజీపీ తెలిపారు.

# అరబ్ ఎమిరేట్ వెళ్లే వారికి శుభవార్త

## వీసా ఆన్ అరైవల్ ప్రారంభించిన ఎమిరేట్స్

**న్యూఢిల్లీ,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):**యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు వెళ్లే భారతీయులు ఇక సులువుగా వీసా పొందవచ్చు. యూఏఈలో దిగిన వెంటనే వీసా పొందే అవకాశం అందుబాటులోకి వచ్చింది. ఇందుకోసం వీసా-ఆన్-అరైవల్ ను యూఏఈ ప్రారంభించినట్లు అక్కడున్న భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. అర్హత కలిగిన భారతీయ పౌరులు.. 14 రోజుల వ్యవధితో కూడిన వీసాను యూఏఈ ఎయిర్‌పోర్టులోనే పొందే అవకాశం ఉంటుందని తెలిపింది. వీసా-ఆన్-అరైవల్ సదుపాయానికి సంబంధించి పలు అంశాలను భారత్ రాయబార కార్యాలయం వెల్లడించింది. అమెరికా జారీచేసిన గ్రీన్ కార్డు లేదా చెల్లుబాటయ్యే వీసా, యురోపియన్ యూనియన్ దేశాలు, యూకే దేశాలు ఇచ్చిన రెసిడెన్స్, వీసాలు కలిగి ఉన్నవారు వీటిని పొందవచ్చు. పాస్‌పోర్టు కనీసం 6 నెలలు చెల్లుబాటు అయ్యేలా ఉండాలి. తొలుత 14 రోజుల వ్యవధితో కూడిన వీసా పొందవచ్చుని, మరో 14రోజులు పొడిగించుకునే అవకాశం ఉంటుంది. లేదా పొడిగింపునకు వీలుకాని 60 రోజుల వ్యవధితో కూడిన వీసాను తీసుకునే వెసులుబాటు ఉంది.

# పంజాబ్ సరిహద్దుల్లో ఆర్డిఎక్స్ స్వాధీనం

## డ్రోన్ ద్వారా జారవిడిచన పాకిస్తాన్

**చండీఘడ్,అక్టోబర్18(ది క్రైమ్ న్యూస్):**పంజాబ్‌లోని ఫజిల్కాలోని సరిహద్దు గ్రామంలో పాకిస్తాన్ నుండి డ్రోన్ ద్వారా జారవిడిచినట్లు అనుమానిస్తున్న కిలో ఆర్‌డిఎక్స్ పేలుడు పదార్థాలను సరిహద్దు భద్రతా దళం గురువారం స్వాధీనం చేసుకుంది. బహదుర్కే పోస్ట్ సమీపంలో దొరికిన సరుకులో ఇన్‌స్ట్రక్షన్ మాన్యువల్‌తో పాటు డిటోనేటర్ కూడా ఉందని బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. పంజాబ్‌లో పంచాయతీ ఎన్నికలకు దారితీసిన వారంలో భారత్‌లోకి మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్న 10 పాకిస్థానీ డ్రోన్‌లు, 16 కిలోల హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకోవడంతో అంతర్జాతీయ సరిహద్దులో డ్రోన్ కార్యకలాపాలు పెరిగాయని బిఎస్ఎఫ్ అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. అక్టోబర్ 15న పంచాయతీ ఎన్నికలు జరిగాయి.

# గర్భధారణ సమయంలో బొప్పాయి తినడం వల్ల అబార్షన్ అవుతుందా? వైద్యులు ఏం చెబుతున్నారు?



గర్భధారణ సమయంలో మహిళలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. తల్లి, బిడ్డ ఇద్దరి భద్రత ముఖ్యం. చిన్న పొరపాటు కూడా తల్లి, బిడ్డపై ప్రభావం చూపుతుంది. ఈ సమయంలో ఆహారం, పానీయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడానికి ఇది కారణం. ప్రెగ్నెన్సీ సమయంలో బొప్పాయి తినకూడదని మీరు తరచుగా వినే ఉంటారు. ఇంటి పెద్దలు కూడా అలానే చెబుతుంటారు. వైద్యులు కూడా వివిధ సలహాలు ఇస్తారు. గర్భిణీ స్త్రీలు బొప్పాయి తింటే గర్భస్రావం అవుతుందని కూడా కొందరు అంటున్నారు. ఇందులో ఎంత నిజం ఉందో చెబుతారా? ఒక అధ్యయనం ప్రకారం, గర్భధారణ సమయంలో పచ్చి బొప్పాయి తినడం వల్ల గర్భస్రావం లేదా అకాల డెలివరీ ప్రమాదాన్ని పెంచుతుందని, పండిన బొప్పాయి తినడం గర్భస్రావం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎలుకలపై చేసిన ప్రయోగం తర్వాత 2002లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో పండిన బొప్పాయిని తిన్న గర్భిణీ ఎలుకలకు గర్భస్రావం అయ్యే ప్రమాదం తక్కువగా ఉందని, అయితే పచ్చి బొప్పాయి తినడం వల్ల గర్భస్రావం, నెలలు నిండకుండానే డెలివరీ అయ్యే ప్రమాదం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బొప్పాయిలో ఉండే ఎంజైమ్‌ల వల్ల గర్భస్థ శిశువుకు నష్టం పెరుగుతుంది. అయితే, ఇప్పటి వరకు మనుషులపై అలాంటి అధ్యయనం లేదా పరిశోధన జరగలేదు. కానీ బొప్పాయి వినియోగం పూర్తిగా ప్రయోజనకరం లేదా హానికరం అని చెప్పలేము. పచ్చి లేదా పండిన బొప్పాయిలో లేటెక్స్, పాపైన్ ఉంటాయి. ఇవి అభివృద్ధి చెందుతున్న పిండానికి హానికరం. బొప్పాయిలోని రబ్బరు పాలు గర్భాశయం సంకోచించటానికి కారణమవుతుంది. ఇది పిండానికి చాలా హానికరం. గర్భధారణ సమయంలో పండిన బొప్పాయి తినడం ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ప్రజలు పండిన, సగం పండిన బొప్పాయి మధ్య గందరగోళానికి గురవుతారు. అటువంటి పరిస్థితిలో పిల్లలకి ఎటువంటి హాని జరగకుండా ఉండటానికి ప్రజలు బొప్పాయి తినకుండా ఉంటారు. బొప్పాయిని ప్రెగ్నెన్సీ సమయంలో తినవచ్చని, పూర్తిగా పక్వానికి వచ్చి తక్కువ పరిమాణంలో తీసుకుంటేనే తినవచ్చని కొందరు ఆరోగ్య నిపుణులు అంటున్నారు. పూర్తిగా పండిన బొప్పాయి విటమిన్ సి, విటమిన్ ఇ మూలం. అలాగే ఫోలిక్ యాసిడ్‌తో పాటు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.(గమనిక: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది.



# 6 నెలల వయస్సు వరకు పిల్లలకు నీరు తాగించకూడదు..

ఇంట్లోకి చిన్న అతిథి రాగానే.. తాతయ్యలే కాదు, ఇంట్లోని ప్రతి పెద్దాయన కూడా బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు తల్లిదండ్రులకు సలహాలు ఇవ్వడం మొదలుపెడతారు. తల్లిదండ్రులకు వైద్యులు ఇచ్చే సలహాల్లో ఆరు నెలల శిశువులకు నీరు తాగించకూడదనేది ఒకటి. నవజాత శిశువులకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇస్తారు. వైద్యులు వారికి ఆహారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. అంతే కాదు తాగేందుకు నీళ్లు కూడా ఇవ్వడానికి వైద్యులు నిరాకరిస్తున్నారు. వేసవిలో విపరీతమైన వేడిలో, కొన్నిసార్లు తల్లులు, కుటుంబ సభ్యుల మనస్సులో ఒక ప్రశ్న ఉంటుంది. పిల్లవాడు నీరు తాగకపోతే అతనికి ఏ డీహైడ్రేషన్ సమస్య వస్తుందని. అయితే, వైద్యుల తెలిపిన వివరాల ప్రకారం, తల్లి పాలలో 80 శాతం నీరు ఉంటుంది. ఇది అవసరమైన అన్ని పోషణ, డీహైడ్రేషన్ సమస్యను తీరుస్తుంది. 6 నెలల వరకు నవజాత శిశువుకు తల్లి పాలు తప్ప మరేమీ ఇవ్వకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) పేర్కొంది. నవజాత శిశు వులకు నీరు ఇస్తే, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ప్రమాదం ఉంది. ఈ స్థితిలో శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఎలక్ట్రోలైట్స్ శరీరంలోని ఖనిజాలు, రక్తం, మూత్రం, ఇతర శరీర ద్రవాలలో ఉంటాయి. సోడియం, క్లోరిన్, ఫాస్ఫేట్, పొటాషియం అన్నీ ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సరైన సమతుల్యతను నిర్వహించడం చాలా ముఖ్యం. ఇది కాకుండా, ఫార్ములా పాలు తాగే పిల్లల శరీరం కూడా నీరు లేకుండా హైడ్రేట్ గా ఉంటుంది. అందుకే కనీసం 6 నెలల తర్వాత మాత్రమే పిల్లలకు నీరు ఇవ్వాలని సూచిస్తున్నారు వైద్యులు. డైల్యూటెడ్ ఫార్ములా పాలను తినిపించడం లేదా ఎక్కువ నీరు ఇవ్వడం శిశువు ఆరోగ్యాన్ని మరింత దిగజార్చుతుందని గుర్తుంచుకోండి. సాధారణ నీటిని తాగడం వల్ల బిడ్డకు ఎలాంటి శక్తి అందదని నిపుణులు చెబుతున్నారు. ఇది



కాకుండా ఇది ఖాళీ కేలరీలను కూడా కలిగి ఉంటుంది. కనుక ఇది 6 నెలల ముందు శిశువుకు ప్రయోజనకరం కాదు. బదులుగా ఇది పిల్లల అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది.

## బాడీ మసాజ్ ఎందుకు, ఎవరికి అవసరం..? తప్పక తెలుసుకోవాలి.



వయసు యాభై దాటితే మీ దినచర్యలో బాడీ మసాజ్ కూడ చేర్చుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. 45 నుంచి 50 దాటితే శరీరం లోపల ఉండే భాగాల ఎదుగుదల ఆగిపోయి అరుగుదల క్రమంగా మొదలవుతుంది. ఫలితంగా పని సామర్థ్యం తగ్గి కాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, మెడ నొప్పులు, బ్యాక్ పెయిన్ వంటి రుగ్మతలు వేధిస్తుంటాయి. వీటికి చెక్ పెట్టాలంటే రెగ్యులర్ బాడీ మసాజ్ చాలా అవసరం. ఇందుకోసం మన ఇంట్లోనే రోజూ ఉదయం స్నానం చేయడానికి ఓ అరగంట ముందు 10-15 నిమిషాల పాటు మనకు మనంగా బాడీ మసాజ్ చేసుకుంటే సరిపోతుంది. బాడీ పెయిన్స్ మరీ ఎక్కువగా ఉంటే ఫిజియోథెరపీ వంటివి తప్పవు. బాడీ మసాజ్‌తో ఒళ్లు నొప్పులు రాకుండా ఉంటాయి. ముందే ఒంటి నొప్పులతో ఇబ్బంది పడుతున్నట్టయితే అవి తగ్గిపోతాయంటున్నారు. ఇంట్లోనే బాడీ మసాజ్ ఎలా చేసుకోవాలి.. ఆరోగ్య ప్రయోజనాలేంటో కూడా తెలుసుకుందాం.. ఇంట్లోనే బాడీ మసాజ్ చేసుకోడానికి కొబ్బరి నూనె లేదా బాదం నూనెను ఉదయం స్నానానికి వెళ్ళేముందు ఓ పది పదిహేను నిమిషాల పాటు ఆయిల్‌తో బాడీ మసాజ్ క్రమం తప్పకుండా చేసుకుంటే..చక్కటి ఫలితం ఉంటుంది. ఇందుకోసం కావాలంటే మంచి ఆయుర్వేద పెయిన్ రిలీఫ్ ఆయిల్ వాడినా మంచి ఫలితాలే వస్తాయి. మసాజ్ కోసం కావాల్సిన ఆయిల్ తీసుకుని మన చేతి వేళ్ళతోనే రాపిడి ప్రెషర్ తో ఒళ్ళంతా పట్టించాలి. ఓ పది నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. రోజూ క్రమం తప్పకుండా ఇలా చేస్తూ ఉంటే ఒళ్లు నొప్పులు మన దరి చేరవంటున్నారు. బాడీ పెయిన్స్ విషయంలో ముందే జాగ్రత్త పడటం చాలా అవసరం అంటున్నారు నిపుణులు. లేదంటే ఆ తర్వాత వైద్యం కోసం, ఫిజియోథెరపీ మెడిసిన్లు అంటూ ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఇలాంటి జాయింట్ పెయిన్స్, బాడీ పెయిన్స్ మరింత తీవ్రమైతే వేలకు వేలు పెట్టి ఖరీదైన సర్జరీలు, టెన్షన్లు తప్పవని నిపుణులు సూచిస్తున్నారు. ఒళ్లు నొప్పుల సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు అనేక మంది ఉన్నారు. కాబట్టి రోజూ మనం బాడీ మసాజ్ అలవాటు చేసుకుంటే.. ఎన్నో అనారోగ్య సమస్యలను రాకుండా ముందే అడ్డుకోగలం అంటున్నారు. ప్రతిరోజూ మార్నింగ్ వాక్ తరువాత రెగ్యులర్‌గా బాడీ మసాజ్ చేసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదంటున్నారు. బాడీ మసాజ్ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఒకటి, రెండు కాదు.. ఏకంగా 25 రకాల లాభాలు ఉన్నాయని వైద్యులు, నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బాడీ మసాజ్ వలన రక్తప్రసరణ బాగా మెరుగవుతుంది. లో బ్లడ్ ప్రెషర్ ను నియంత్రిస్తుంది. ఒత్తిడిని బాగా తగ్గిస్తుంది. మజిల్స్ టెన్షన్ ని తగ్గిస్తాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బాడీ పెయిన్స్ రాకుండా ఉంటాయి. ఆల్రెడీ బాడీ పెయిన్స్ ఉంటే తగ్గుతాయి.

## ఆ దేశంలో కొన్ని రకాల కాస్మెటిక్ ఉత్పత్తులతో తీవ్ర అనారోగ్యం.. వాటి అమ్మకం, వినియోగంపై నిషేధం..

ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కొన్ని రకాల మెడిసిన్స్ అమ్మకాలపై నిషేధం విధించింది. ముఖ్యంగా మైక్రోడెర్మాబ్రేషన్ వంటి కొన్ని కాస్మెటిక్ విధానాలకు ఉపయోగించే ముందులు లేదా కాస్మెటిక్ సర్జరీ తర్వాత నొప్పిని తగ్గించడానికి అమ్మే ఓవర్-ది-కౌంటర్ అనాల్జేసిక్ ఉత్పత్తులను ఉపయోగించవద్దని వినియోగదారులను హెచ్చరిస్తోంది. లేజర్ హెయిర్ రిమూవల్, టాటూయింగ్, చెవులు లేదా శరీరం మీద ఎక్కడైనా పియర్సింగ్ చేసినప్పుడు ఉపయోగిస్తున్న కొన్ని రకాల మందులపై నిషేధం విధించింది. అంతేకాదు ఫెడరల్ చట్టాన్ని ఉల్లంఘించి ఈ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసినందుకు ఆరు కంపెనీలకు, ఏజెన్సీలకు హెచ్చరిక లేఖలు జారీ చేసింది ప్రకారం ఈ ఉత్పత్తుల్లో కొన్ని లిడోకాయిన్ వంటి పదార్థాలను కలిగి ఉన్నాయని లేబుల్ చేయబడ్డాయి. ఇవి ఓవర్-ది-కౌంటర్ అంటే నొప్పి నివారణ ఉత్పత్తుల కోసం అనుమతించిన దానికంటే ఎక్కువ సాంద్రతలలో లిడోకాయిన్ వంటి పదార్థాలు ఉన్నట్లు తాము గుర్తించినట్లు చెప్పారు. డ్రగ్స్ కోసం కొత్త మార్కెటింగ్ కోడ్ "కొన్ని కాస్మెటిక్ చికిత్స చేసే సమయంలో ఈ ఉత్పత్తుల్లో క్రమరహిత హృదయ స్పందన, మూర్ఛ వంటి వ్యాధులకు కారకులుగా మారవచ్చు అని పేర్కొన్నారు. అంతేకాదు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కూడా కలుగుతున్నాయని తాము గుర్తించినట్లు.. ఈ ఉత్పత్తులు తీసుకుంటున్న వినియోగదారుడు తీసుకునే ఆహార పదార్థాలతో కూడా సంకర్షణ చెందుతాయి, "అని పేర్కొంది. "ఈ ఉత్పత్తులు వినియోగదారులకు ఆమోదయోగ్యంకాని నష్టాలను కలిగిస్తున్నాయని.. కనుక మార్కెట్లో వీటి అమ్మకాలపై నిషేధం విధించినట్లు జిల్ ఫర్మాన్, సెంటర్‌లో కంప్లైయన్స్ ఆఫీసర్స్ డైరెక్టర్ అన్నారు. గత దశాబ్దంలో ఇలాంటి ఉత్పత్తుల గురించి వినియోగదారులకు హెచ్చరికలు చేసినప్పటికీ, ఏజెన్సీ ఆన్‌లైన్ , రిటైల్ స్టోర్‌ల్లో అందుబాటులో ఉంచుతూ ప్రమాదకరమైన ఉత్పత్తులను అమ్మకాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. డుచెన్ మస్కులర్ డిస్ట్రోఫీకి స్టెరాయిడ్ ఉపయోగించని చికిత్సకు ఆమోదం తెలిపింది. అంతేకాదు ఈ సమస్యలను ఎలా పరిష్కరిస్తారో లేదా ఉత్పత్తులు చట్టాన్ని ఉల్లంఘించలేదని తాము భావిస్తున్నట్లు వివరిస్తూ అందుకు తగిన సమాచారాన్ని అందించాలని.. తాము ఇచ్చిన నోటీసు అందుకున్న 15 రోజులలోపు ఈ కంపెనీ యాజమాన్యం ప్రతిస్పందించాలని కంపెనీలను కోరింది. ఇప్పటికే ఉత్పత్తి చేసిన మెడిసిన్స్ ను స్వాధీనం చేసుకోవడం లేదా ఉల్లంఘించే ఉత్పత్తుల తయారీని, పంపిణీని నిలిపివేయాలని సదరు కంపెనీలను కోరుతోంది. అంతేకాదు ఇందుకు సంబంధించిన కోర్టు ఆర్డర్‌తో సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మైక్రోడెర్మాబ్రేషన్ ఉత్పత్తులనులోకి ప్రవేశించకుండా, వినియోగదారుల వద్దకు చేరకుండా ఆపడానికి ఈ కంపెనీలలో కొన్నింటిని హిట్ లిస్ట్ లో ఉంచినట్లు పేర్కొంది.



## ఉదయాన్నే పరగడుపున ఈ డ్రింక్ తాగితే అనేక వ్యాధులు పరార్.. అద్భుతమైన హెూమ్ రెమిడీస్



ప్రస్తుతం చాలా మందిని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. కొన్ని హెూమ్ రెమిడిస్ పాటించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అయితే ఉదయాన్నే కొన్ని డ్రింక్స్ తాగినట్లయితే శరీరంలోని కొన్ని సమస్యలు తొలగిపోతాయి. అల్లం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. అన్ని వేళలా మందులు తీసుకునే బదులు, మీరు వంటగదిలోని కొన్ని వస్తువులపై ఆధారపడవచ్చు. అటువంటి పదార్థాలలో ఒకటి అల్లం. అల్లం అనేక పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉన్నాయి. ఇందులో క్రోమియం, విటమిన్ సి, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ కూడా ఉన్నాయి. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడగలదు. మీరు టాన్సిల్ సమస్యలతో బాధపడుతుంటే మీకు అల్లం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. గొంతు నొప్పి నుండి టాన్సిలైటిస్ వరకు అన్నింటి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్ గుణాలు ఉన్నాయి. అలాగే ఇవన్నీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అల్లం రసం కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో అల్లం రసం తాగడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం రసం మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మేలు చేస్తుంది.ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా అల్లం రసం కలపండి. క్రమం తప్పకుండా తాగాలి. అప్పుడు తేడా మీకే అర్థమవుతుంది. మీరు రోజంతా చాలా ఉల్లాసంగా ఉండగలరు. అయితే మీరు నిద్రలేచి, ఖాళీ కడుపుతో ఈ అల్లం నీటిని తాగితే, మీరు కేవలం కొన్నింటితో బరువు తగ్గవచ్చు. అందుకే ఈరోజు నుండే అలవాటు చేసుకోండి. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. వీటిని అనుసరించే ముందు వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# డయాబెటిస్ ఎన్ని రకాలు..

## ఎలా సంభవిస్తుంది? నివారణ చర్యలు ఏమిటి?



డయాబెటిస్ చాలా సాధారణ సమస్యగా మారుతోంది. నేడు ప్రతి ఇంట్లో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. భారతదేశంలో ఈ సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు యువత చిన్న వయస్సులోనే ఈ వ్యాధికి గురవుతున్నారు. డయాబెటిస్ అనేది చాలా తీవ్రమైన సమస్య. ఇది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుదల కారణంగా సంభవిస్తుంది. దానిని నియంత్రించకపోతే అది క్రమంగా శరీరంలోని ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రకారం, 2030 నాటికి భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రెట్టింపు అవుతుంది. మధుమేహం రావడానికి గల కారణాలను, దానిని నివారించే మార్గాలను తెలుసుకుందాం. మధుమేహం అంటే ఏమిటి? శరీరంలో రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగినప్పుడు ఈ సమస్యను డయాబెటిస్ అంటారు. వాస్తవానికి, శరీరంలోని రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించే పని ఇన్సులిన్ ద్వారా జరుగుతుంది. ఇది ప్యాంక్రియాస్‌లో ఉత్పత్తి అవుతుంది. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి అయిన తర్వాత రక్తంలో ఉండే గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. కానీ కొన్ని కారణాల వల్ల క్లోమం తగినంత పరిమాణంలో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోయినప్పుడు, శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరిగి మధుమేహం సమస్య ప్రారంభమవుతుంది. మధుమేహం రకాలు మధుమేహం ప్రధానంగా రెండు రకాలుగా విభజించబడింది: టైప్-1, టైప్-2 మధుమేహం. ప్యాంక్రియాస్‌లో ఏదైనా లోపం కారణంగా చిన్నతనం నుండి ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు, పిల్లవాడు టైప్-1 డయాబెటిస్‌కు గురవుతాడు. అతని శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేకపోవటం వలన అతని జీవితాంతం ఇన్సులిన్ ఇవ్వబడుతుంది. టైప్-2 మధుమేహం మన అనారోగ్య జీవనశైలి కారణంగా వయస్సు పెరిగేకొద్దీ వస్తుంది. కానీ ఈ రోజుల్లో యువత అనారోగ్య జీవనశైలి చిన్న వయస్సులోనే టైప్-2 డయాబెటిస్‌కు కారణం అవుతోంది. టైప్ 2 డయాబెటిస్‌కు కారణాలు అనారోగ్య జీవనశైలి ఒత్తిడి బయట జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం క్రమరహిత జీవనశైలి తక్కువ శారీరక శ్రమ ఊబకాయం మధుమేహం నివారణ జీవనశైలి మెరుగుదల ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకోవడం ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, సీజనల్ పండ్లను తీసుకోవడం తగినంత నీరు తాగడం ఒత్తిడిని తగ్గించండి శారీరకంగా చురుకుగా ఉండటం రోజూ అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయడం స్థూలకాయాన్ని నియంత్రిస్తుంది కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి వ్యాధులను నివారించడం బయట జంక్, ఫాస్ట్ ఫుడ్ తక్కువగా తినండి

# బీర్ తాగితే ఒంటికి చలువ చేస్తుందా..? కిడ్నీలో రాళ్లు కరుగుతాయా?



ఎండాకాలం వస్తే మద్యం ప్రియులు బీర్లు తెగ సేవిస్తారు. అదెంటి అంటే.. బీర్ తాగితే ఒంటికి చలవు చేస్తుందని చెబుతారు. కానీ ఇది ఎంతమాత్రం కరెక్ట్ కాదంటున్నారు డాక్టర్లు. అందుకు ఎలాంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవంటున్నారు. అంతేకాదు బీర్ తాగితే గుండెకు మంచిదనే ప్రచారాన్ని కూడా కొట్టి పారేస్తున్నారు. ఇక కొందరు బీర్ తాగడం వల్ల కిడ్నీల్లో రాళ్లు తగ్గుతాయని చాలామంది నమ్ముతారు. ఇది నిజం కాదని నెఫ్రోలాజిస్ట్‌లు నొక్కి చెబుతున్నారు. అయితే బీర్ తాగేవారు లావు అవుతారు అనడంలో కొంతమేర వాస్తవం ఉంది. అయితే బరువు పెరిగేందుకు ఇది మంచి పద్ధతి కాదు. ఒక గ్రాము ఆల్కాహాల్ సేవిస్తే 7 కేలరీలు శరీరానికి అందుతాయి. ఈ క్రమంలో బీర్ అధికంగా సేవిస్తే బరువు పెరుగుతారు. ఇక బీర్‌ను తలకు పట్టిస్తే.. షాంపులా వాడితే జుట్టు పెరుగుతుందన్నది మరికొందరి వాదన. జుట్టు కుదుళ్ల నుంచే బలంగా ఉండాలి. జుట్టుకు ఏదైనా రాసుకుంటే పెరుగుతుందనే దాన్ని సైన్స్ విశ్వసించదు అంటున్నారు డాక్టర్లు. ఆల్కాహాల్ కొద్ది మొత్తంలో తీసుకుంటే మంచిదని గతంలో పరిశోధనల్లో తేలింది. అయితే వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్.. జనవరిలో విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. ఎంత మొత్తంలో ఆల్కాహాల్ తీసుకున్నా కూడా అది ఆరోగ్యానికి చేటే అని వెల్లడించింది. ఆల్కాహాల్ సేవనం పలు రకాల క్యాన్సర్లకు కారణం అవుతుంది. అయితే బీర్ కాకుండా ఇతర రకాల ఆల్కాహాల్ తీసుకునే వారికి లివర్ 5 ఏళ్లలో దెబ్బతింటే, బీర్ తాగే వారికి 10 సంవత్సరాల్లో దెబ్బతింటుందని కొందరు డాక్టర్స్ చెబుతున్నారు.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ..




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో 9 వేల పరుగుల మైలురాయిని పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనతను అందుకున్న భారత నాలుగో బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. న్యూజిలాండ్‌తో బెంగళూరు వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీ చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. న్యూజిలాండ్ బౌలర్ విలియమ్ వేసిన 42 ఓవర్‌లో సింగిల్ తీసిన కోహ్లీ టెస్ట్‌ల్లో 9000 పరుగుల మైలురాయిని పూర్తి చేసుకున్నాడు. 53 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఈ ఫీట్ సాధించాడు. టీమిండియా తరఫున టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో సచిన్ టెండూల్కర్(15921), రాహుల్ ద్రవిడ్(13265), సునీల్ గవాస్కర్(10122) విరాట్ కోహ్లీ కన్నా ముందున్నారు. అయితే 9వేల పరుగుల మైలురాయిని అందుకున్న స్లోయెస్ట్ బ్యాటర్‌గా కోహ్లీ అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. కోహ్లీ 197 ఇన్నింగ్స్‌ల్లో 9వేల పరుగుల మైలురాయిని అందుకుంటే.. రాహుల్ ద్రవిడ్ 176 ఇన్నింగ్స్‌ల్లో, సచిన్ టెండూల్కర్ 179 ఇన్నింగ్స్‌ల్లో, సునీల్ గవాస్కర్ 192 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించారు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక 50 ప్లస్ రన్స్ చేసిన రెండో బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఇప్పటి వరకు 596 ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ 221 సార్లు 50 ప్లస్ రన్స్ చేశాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 264 ఫిఫ్టీ ప్లస్ స్కోర్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. నెంబర్-3లో విరాట్ కోహ్లీకి ఇదే ఫస్ట్ హాఫ్ సెంచరీ కావడం విశేషం. ఈ టెస్ట్‌కు ముందు విరాట్ కోహ్లీ మూడో స్థానంలో 6 మ్యాచ్‌లు ఆడి 97 పరుగులే చేశాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ డకౌటయ్యాడు. దాంతో అతన్ని మూడో స్థానంలో పంపించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. కానీ రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సర్ఫరాజ్ ఖాన్‌తో కలిసి మూడో వికెట్‌కు 136 పరుగులు జోడించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా పోరాడుతోంది. 356 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 49 ఓవర్లలో 3 వికెట్లకు 231 పరుగులు చేసింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ(63 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 52), స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(102 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 70), సర్ఫరాజ్ ఖాన్(78 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 70 బ్యాటింగ్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. సెంచరీ దిశగా సాగిన విరాట్ కోహ్లీ.. మూడో రోజు ఆటలోని చివరి బంతికి కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆజాజ్ పటేల్ రెండు వికెట్లు తీయగా.. గ్లేన్ ఫిలిప్స్ ఓ వికెట్ పడగొట్టాడు. టీమిండియా ఇంకా 125 పరుగుల వెనుకంజలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 46 పరుగులకు ఆలౌటవ్వగా.. న్యూజిలాండ్ 402 పరుగుల భారీ స్కోర్ చేసిన విషయం తెలిసిందే.

# రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులు చేసిన భారత్

## రాణించిన కోహ్లీ, రోహిత్, సర్ఫరాజ్




402 పరుగుల భారీ స్కోరు చేసిన న్యూజిలాండ్ భారత్ ముందు న్యూజిలాండ్ 356 పరుగుల భారీ ఆధిక్యం 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా.. భారత్-న్యూజిలాండ్ మధ్య మొదటి మ్యాచ్ జరుగుతోంది. తొలి టెస్టులో భారత్ ఎదురొడ్డుతుంది. కాగా.. నేడు మూడో రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు కోల్పోయి 231 పరుగులు చేసింది. ప్రస్తుతానికి భారత్ 125 పరుగుల వెనుకంజలో ఉంది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. కోహ్లీ (70), సర్ఫరాజ్ (70లి) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ (52) హాఫ్ సెంచరీతో రాణించాడు. జైస్వాల్ (35) పరుగులు చేశాడు. మూడో రోజు ఆట ముగుస్తుందనగా.. అప్పటి వరకూ నిలకడగా ఆడిన విరాట్ కోహ్లీ ఔటయ్యాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఎట్టకేలకు బ్యాట్ ఝులిపించాడు. న్యూజిలాండ్‌తో బెంగళూరు వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగాడు. తనదైన ట్రేడ్ మార్క్ షాట్స్‌తో విరుచుకుపడ్డాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 2 పరుగులే చేసిన రోహిత్ శర్మ.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. వన్డే తరహా బ్యాటింగ్‌తో 63 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్ సాయంతో 52 పరుగులు చేశాడు. అయితే ఈ హాఫ్ సెంచరీని హిట్ మ్యాన్ తనదైన శైలిలో పూర్తి చేశాడు. ఫియర్‌లెస్ గేమ్‌తో వరుసగా 4, 6, 4 బాది 59 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. మ్యాట్ హెన్రీ వేసిన 21వ ఓవర్‌లో మూడో బంతిని కవర్స్ వైపు బౌండరీ బాదిన రోహిత్.. మరుసటి బంతిని తన ట్రేడ్ మార్క్ పుల్ షాట్‌తో మిడ్ వికెట్ దిశగా సిక్సర్ తరలించాడు. తర్వాతి బంతిని కూడా పుల్‌షాట్‌తో లెగ్ సైడ్ బౌండరీ కొట్టాడు. ప్రస్తుతం ఈ హ్యాట్రిక్ బౌండరీలకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారగా.. నెటిజన్లు రోహిత్ శర్మపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. 'ఏం గుండెరా అది.. వరుస బౌండరీలతో హాఫ్ సెంచరా?' అంటూ కామెంట్ చేస్తున్నారు. బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ల్లో తీవ్రంగా నిరాశపరిచిన రోహిత్.. కీలక సమయంలో ఫామ్‌లోకి వచ్చాడు. సాధికారకమైన బ్యాటింగ్‌తో సెంచరీ చేసేలా కనిపించిన రోహిత్.. దురదృష్టవశాత్తు అజాజ్ పటేల్ వేసిన మరుసటి ఓవర్‌లోనే క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అజాజ్ పటేల్ వేసిన బంతిని రోహిత్ చక్కగా డిఫెన్స్ చేసాడు. కానీ పిచ్ అయిన బంతి వికెట్లను తాకేసింది. రోహిత్ శర్మ అప్రమత్తమైనప్పటికీ లాభం లేకపోయింది. ఈ అనూహ్య ఘటనకు అంతా అవాక్కయ్యారు. రోహిత్ శర్మ అయితే తలపట్టుకున్నాడు. బాధగా క్రీజును వీడాడు. అజాజ్ పటేల్ వేసిన 22వ ఓవర్‌లో ఈ దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని ఆజాజ్ పటేల్ ఆఫ్ స్టంప్ లెంగ్త్‌లో వేసాడు. రోహిత్ దాన్ని ఫార్వర్డ్ డిఫెన్స్ చేశాడు. కానీ ఔట్ సైడ్ ఎడ్జ్ అయిన బంతి ప్యాడ్స్-బ్యాట్ మధ్య ఉన్న ఖాళీ నుంచి వెళ్లి వన్ స్టెప్ తీసుకోని నిదానంగా వికెట్లు వైపు కదిలింది. రోహిత్ అప్రమత్తమయ్యే లోపే వికెట్లను తాకేసింది. రోహిత్ వెనుదిరిగినా.. విరాట్ కోహ్లీ, సర్ఫరాజ్ ఖాన్ నిలకడగా ఆడుతున్నారు. ఇద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. అంతకుముందు న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 402 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర(134) సెంచరీ చేయగా.. టీమ్ సౌథీ(65) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బుమ్రాకు ఓ వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 46 పరుగులకే ఆలౌటైన విషయం తెలిసిందే. దాంతో న్యూజిలాండ్‌కు 356 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

# ఐపీఎల్ 2025కి ధోనీ దూరం!

టీమిండియా దిగ్గజ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ అప్‌కమింగ్ ఐపీఎల్ సీజన్ ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఆడే విషయంపై ధోనీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) వర్గాలు పేర్కొన్నాయి. జట్టులో కొనసాగే విషయంపై ధోనీని సంప్రదించినా.. అతను అందుబాటులోకి రాలేదని సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథ్ తెలిపారు. ధోనీని కలిసి అతని అభిప్రాయం తెలుసుకున్న తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని కాశీ విశ్వనాథ్ చెప్పారు. ధోనీ కోసమే చెన్నై సూపర్ కింగ్స్ బీసీసీఐపై ఒత్తిడి చేసింది. పక్కకు పెట్టిన ఓ పాత ఐపీఎల్ నిబంధనను మళ్లీ అమలు చేసేలా చేసింది. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు భారత దేశవాళీ క్రికెట్‌కు దూరమై ఐదు సంవత్సాలు పూర్తయిన ఆటగాళ్లను అనామక ఆటగాళ్లుగా పరిగణించే పాత రూల్‌ను సీఎస్‌కే ఒత్తిడి మేరకు బీసీసీఐ మళ్లీ ప్రవేశపెట్టింది. దాంతో చెన్నై సూపర్ కింగ్స్‌కు ధోనీని అనామక ఆటగాడిగా రూ. 4 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకునే వెసులుబాటు కలిగింది. ధోనీ కోసమే ఈ రూల్‌ను మళ్లీ ప్రవేశపెట్టినట్లు కూడా జోరుగా ప్రచారం జరిగింది. దాంతో ఐపీఎల్ 2025 సీజన్ ధోనీ ఆడటం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ కాశీ విశ్వనాథ్ వ్యాఖ్యలు ధోనీ అభిమానుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ప్రస్తుతం 43 ఏళ్ల వయసులో ఉన్న ధోనీ.. మోకాలి నొప్పితో బాధపడుతున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్ ముగిసిన వెంటనే ముంబైలో సర్జరీ కూడా చేసుకున్నాడు. కానీ అతను పూర్తి ఫిట్‌గా లేడనే వార్తలు వస్తున్నాయి. మునపటిలా వికెట్ కీపింగ్ చేయకపోవడంతో పాటు రన్నింగ్ చేయలేకపోతున్నాడని, వయసు రీత్యా వచ్చిన సమస్యలని ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ వీడ్కోలుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, రిటెన్షన్ రూల్స్ వచ్చిన తర్వాతే ఆడేది? ఆడనది చెబుతానని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ధోనీ చెప్పుకొచ్చాడు. బీసీసీఐ ఇప్పటికే రిటెన్షన్ రూల్స్ ప్రకటించడంతో పాటు ఐపీఎల్ 2025 మెగా వేలాన్ని నవంబర్ 30న నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. టీమ్స్ పర్స్ వాల్యూను రూ. 120 కోట్లు పెంచిన బీసీసీఐ.. ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకోవాలంటే వరుసగా రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 11 కోట్లు, రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 4 కోట్లు చెల్లించాలని పేర్కొంది. గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను, ఇద్దర్నీ అనామక ప్లేయర్లను తీసుకోవాలని పేర్కొంది. అక్టోబర్




31లోపు రిటెన్షన్ జాబితాలను సమర్పించాలని ఫ్రాంచైజీలను ఆదేశించింది. అయితే ధోనీ నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో రిటెన్షన్ లిస్ట్‌పై సీఎస్‌కే మల్లగుల్లాలు పడుతోంది.

# స్పోర్ట్స్

## స్టన్నింగ్ షాట్‌తో ఆకట్టుకున్నాడు




టీమిండియా యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ స్టన్నింగ్ షాట్‌తో ఆకట్టుకున్నాడు. న్యూజిలాండ్‌తో బెంగళూరు వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో సర్ఫరాజ్ ఖాన్ కళ్లు చెదిరే ర్యాంప్ షాట్ ఆడాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన సర్ఫరాజ్ ఖాన్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం హాఫ్ సెంచరీతో ఫామ్‌లోకి వచ్చాడు. విరాట్ కోహ్లీతో కలిసి మూడో వికెట్‌కు 136 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వికెట్‌పై బ్రేక్ డ్యాన్స్ చేస్తూ బంతిని బౌండరీకి తరలించాడు. టీ20 తరహా బ్యాటింగ్‌తో న్యూజిలాండ్ బౌలర్లపై విరుచుకుపడిన సర్ఫరాజ్ ఖాన్.. 42 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే విలియమ్ ఓ రూర్కే వేసిన 27వ ఓవర్‌లో సర్ఫరాజ్ ఖాన్ ఆడిన ఓ షాట్ నెట్టింట వైరల్‌గా మారింది. 'ఇదెక్కడి షాట్ రా అయ్యా'అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఈ ఓవర్ చివరి బంతిని విలియమ్ లో-బౌన్సర్‌గా వేయగా.. సర్ఫరాజ్ ఖాన్ వెనక్కి వంగా అప్పర్ కట్ షాట్ ఆడాడు. దాదాపు నేలకు తాకేలా కిందికి వంగి ఆడిన ఈ షాట్.. అందర్నీ ఆశ్చర్యపరిచింది. బంతి కీపర్ తలపై నుంచి బౌండరీ దూసుకెళ్లింది. ఈ షాట్ చూసి అందరూ అవాక్కయ్యారు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పిచ్ బ్రేక్ డ్యాన్స్ చేస్తున్నాడని నెటిజన్లు సెటైర్లు పేల్చుతున్నారు. ఇదే ఓవర్ నాలుగో బంతిని సర్ఫరాజ్ ఖాన్ అప్పర్ కట్‌తోనే సిక్సర్ బాదాడు. 7 ఫోర్లు, 3 సిక్సర్లతో సర్ఫరాజ్ ఖాన్ వేగంగా పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా పోరాడుతోంది. 356 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 49 ఓవర్లలో 3 వికెట్లకు 231 పరుగులు చేసింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ(63 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 52), స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(102 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 70), సర్ఫాజ్ ఖాన్(78 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 70 బ్యాటింగ్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. సెంచరీ దిశగా సాగిన విరాట్ కోహ్లీ.. మూడో రోజు ఆటలోని చివరి బంతికి కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆజాజ్ పటేల్ రెండు వికెట్లు తీయగా.. గ్లేన్ ఫిలిప్స్ ఓ వికెట్ పడగొట్టాడు. టీమిండియా ఇంకా 125 పరుగుల వెనుకంజలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 46 పరుగులకు ఆలౌటవ్వగా.. న్యూజిలాండ్ 402 పరుగుల భారీ స్కోర్ చేసింది.

# సొంతగడ్డపై పాకిస్థాన్ ఎట్టకేలకు విజయం

సొంతగడ్డపై పాకిస్థాన్ ఎట్టకేలకు విజయం సాధించింది. 11 టెస్ట్‌ల తర్వాత తొలి విజయాన్ని నమోదు చేసింది. ఇంగ్లండ్‌తో శుక్రవారం ముగిసిన రెండో టెస్ట్‌లో పాకిస్థాన్ 152 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో 1-1తో సమంగా నిలిచింది. పాకిస్థాన్ స్పిన్నర్లు నోమన్ అలీ, సజీద్ ఖాన్ 20 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో సాజిద్ ఖాన్ ఏడు వికెట్లు తీస్తే.. నోమన్ అలీ మూడు వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో నోమన్ అలీ 8 వికెట్లు తీస్తే.. సాజిద్ ఖాన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో ఈ ఇద్దరూ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. 52 ఏళ్ల తర్వాత ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఇద్దరు బౌలర్లే 20 వికెట్లు తీయడం ఇదే తొలిసారి. 1972 యాషెస్ సిరీస్‌లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బౌలర్లు డెన్నిస్ లిల్లీ, బాబ్ మాస్సీ తొలిసారి ఈ ఘనతను అందుకున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 366 పరుగులు చేసింది. యువ ప్లేయర్ కమ్రాన్ గులామ్(118) సెంచరీతో చెలరేగగా.. సయీమ్ అయుబ్(77) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జాక్‌లీచ్(4/114) నాలుగు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్(3/50) మూడు వికెట్లు పడగొట్టాడు. మాథ్యూ పాట్స్ రెండు వికెట్లు తీయగా.. షోయబ్ బషీర్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 291 పరుగులకు ఆలౌటైంది. బెన్ డక్కెట్(114) ఒక్కడే సెంచరీతో రాణించాడు. పాకిస్థాన్ బౌలర్లలో సాజిద్ ఖాన్(7/111) ఏడు వికెట్లు తీయగా.. నోమన్ అలీ(3/101) మూడు వికెట్లు పడగొట్టాడు. 75 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్ 221 పరుగులు చేసింది. సల్మాన్ అఘా(63) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్(4/66) నాలుగు, జాక్ లీచ్(3/67), బ్రైడన్ కార్స్(2/29) రెండు వికెట్లు పడగొట్టారు. 297 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 144 పరుగులకు కుప్పకూలింది. సంక్షిప్త స్కోర్లు: పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్: 366 ఆలౌట్ ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 291 ఆలౌట్ పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్: 221 ఆలౌట్ ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: 144 ఆలౌట్

# తొలి టెస్టు మ్యాచ్‌లో గాయపడ్డ బుమ్రా

న్యూజిలాండ్‌తో శుక్రవారం జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయపడ్డాడు. అయితే.. అతనికి గాయం ఎంత తీవ్రంగా ఉందనే దానిపై బీసీసీఐ అప్‌డేట్ ఇవ్వలేదు. ఇప్పటికే.. మోకాలి గాయం కారణంగా రిషబ్ పంత్ ఆటకు దూరంగా ఉండటంతో టీమ్ మేనేజ్‌మెంట్‌లో ఆందోళన పెరిగింది. బుమ్రా వేలికి గాయమైనప్పటికీ.. మూడో రోజు లంచ్ బ్రేక్ తర్వాత బుమ్రా బౌలింగ్ చేశాడు. వేలి నుంచి రక్తం వచ్చినా.. చికిత్స అనంతరం బౌలింగ్ చేశాడు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 86వ ఓవర్‌లో లంచ్ తర్వాత ఫిజియో మైదానంలో కనిపించాడు. ఆ తర్వాత భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ కామెంట్రీ సమయంలో ఫాస్ట్ బౌలర్ మధ్య వేలు కోసుకుపోయి రక్తస్రావం అవుతుందని చెప్పాడు. నొప్పితోనే బుమ్రా ఆ ఓవర్ పూర్తి చేశాడు. మళ్లీ ఓవర్ బౌలింగ్ చేయడానికి వచ్చినప్పుడు అతని వేలికి టేప్‌తో కనిపించింది.




## గేమ్‌ఛేంజర్‌లో పాట కోసం 20కోట్లు ఖర్చు

రిచ్ లుక్‌లో ఉండేలా శంకర్ జాగ్రత్తలు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్' దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్. 2025లో సంక్రాంతి కానుకగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటీకే ఫిల్మ్ మేకర్స్ 'జరగండి జరగండి', 'రా మచ్చా మచ్చా' సాంగ్స్ రిలీజ్ చేసి అభిమానుల్లో హైప్ పెంచారు. నెక్ట్స్ ఓ మెలోడీ సాంగ్‌ని రిలీజ్ చేయబోతున్నారు. గ్రాండ్ విజువల్స్‌తో చిత్రీకరించిన ఈ పాటను నిర్మించటానికి నాలుగు చిన్న సినిమాలను నిర్మించే బడ్జెట్‌లో చేశారట. దీంతో అందరు నోటిపై వేలేసిన.. డైరెక్టర్ శంకర్‌కి ఇది మామూలు విషయం. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన 'జరగండి జరగండి' సాంగ్ యూట్యూబ్‌లో 45 మిలియన్ వ్యూస్ కొల్లగొట్టి హిట్‌గా నిలిచింది. ఇటీవల రిలీజ్ చేసిన 'రా మచ్చా మచ్చా' లిరికల్ సాంగ్ కూడా 35 మిలియన్ వ్యూస్‌తో యూట్యూబ్ లో రచ్చ రేపింది. అయితే నవంబర్‌లో ఈ సినిమాకి సంబంధించిన నెక్ట్స్ సాంగ్ ఒక లిరికల్ మెలోడీని విడుదల చేస్తామని మూవీ మేకర్స్ ప్రకటించారు. అయితే గ్రాండ్ విజువల్స్‌తో షూట్ చేసిన ఈ పాటకి అక్షరాలా రూ. 20 కోట్లు ఖర్చయిందట. దీంతో టాలీవుడ్ ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్న కోలీవుడ్ ఫ్యాన్స్ మాత్రం శంకర్ సినిమా అంటే ఇదంతా సర్వసాధారణం అంటున్నారు. మరి 20 కోట్లు ఏంటి.. దీంతో నాలుగు చిన్న సినిమాలు నిర్మించొచ్చు. సినిమా బ్లాక్ బస్టర్ అయితే చాలు అంటున్నారు మెగా అభిమానులు. 'రా మచ్చా మచ్చా..' సాంగ్ విషయానికి వస్తే.. రామ్ చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా రూపుదిద్దుకున్న ఈ సాంగ్‌ను భారతీయ సినీమా చరిత్రలో నెవ్వర్ బిఫోర్ అనేలా స్టార్ డైరెక్టర్ శంకర్ తన మార్క్‌ను చూపిస్తూ తెరకెక్కించారు. ఇందులో ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు ఈ పాటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి డాన్స్ చేయటం విశేషం. అది కూడా భిన్నత్వానికి ఏకత్వమైన మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు.. ఇందులో భాగం అయ్యారు.




## హనుమంతుడిగా రిషబ్ షెట్టి?

### జై హనుమాన్ మూవీపై ఊహాగానాలు

దర్శకుడు ప్రశాంత్ వర్మ పేరు 'హనుమాన్' సినిమా విజయంతో ఒక్కసారిగా మారుమోగింది. అతను తదుపరి సినిమా కూడా 'హనుమాన్' సినిమాకి సీక్వెల్‌గా 'జై హనుమాన్' తీస్తున్నట్టు ప్రకటించారు. అందులో అగ్రనటులు నటిస్తున్నారని వార్తలు బాగా వ్యాప్తి చెందిన విషయం కూడా అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికే బాలీవుడ్ అగ్రనటుల్లో ఒకరైన రణ్‌వీర్ సింగ్ ఈ సినిమాలో నటిస్తున్నట్లు టాక్ వినిపించింది. మరోవైపు చిరంజీవి, రామ్‌చరణ్, రానా దగ్గుబాటిలలో ఎవరైనా ఒకరు హనుమంతుడి క్యారెక్టర్ చేయనున్నట్లు ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే అవన్నీ కేవలం పుకార్లే అని తేలింది. తాజాగా హనుమంతుడి రోల్ కోసం ఒక పాన్ ఇండియన్ స్టార్‌ని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఖరారు చేసినట్లు సమాచారం. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్'. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. కోట్లు కలెక్షన్లు రాబట్టింది. పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది. కాంతారా సినిమాతో జాతీయ గుర్తింపు పొందిన హీరో రిషబ్ శెట్టి దైవ భక్తి మెండుగా ఉండే ఈ హీరోకి ప్రశాంత్ 'జై హనుమాన్' స్టోరీ నేరేట్ చేసినట్లు సమాచారం. కథ నచ్చిన రిషబ్ హనుమాన్ రోల్ చేయడానికి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. దీంతో ఈ క్రేజీ కాంబోపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇది కేవలం ఇండస్ట్రీ లీక్.. అఫిషియల్‌గా ఇంకా అనౌన్స్ మెంట్ చేయాల్సిన అవసరం ఉంది. కాగా హనుమాన్ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసిన ప్రైమ్ షో కాకుండా మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాని నిర్మించనుండటం విశేషం.ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు యూఎస్, యూకేల్లో జరుగుతున్నట్లు శాండల్‌వుడ్ మీడియా చెబుతోంది. ఈ సినిమా ప్రస్తుతం కుందాపుర తీర ప్రాంతంలో నిర్మించిన భారీ సెట్‌లో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్నట్లు తెలిసింది. ఈ పాత్ర కోసం రిషబ్ ఇప్పటికే కళరిపయట్టు, గుర్రపు స్వారీలో కఠిన శిక్షణ తీసుకున్నారు. వచ్చే ఏడాది దక్షిణాది భాషలతోపాటు హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.



## రోలెక్స్ పాత్ర ఆధారంగా మూవీ

### హీరో సూర్య ఆసక్తికర విషయం వెల్లడి

కమల్ హాసన్ హీరోగా లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రం 'విక్రమ్' చిత్రంలో సూర్య పోషించిన 'రోలెక్స్'పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మాదకద్రవ్యాల గ్యాంగ్‌లీడర్‌గా సినిమా ÷-లక్రైమాక్స్‌లో ఆయన పండించిన విలనిజం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. రోలెక్స్ పాత్రను ఆధారంగా చేసుకొని ఒక పూర్తిస్థాయి సినిమాను తెరకెక్కిస్తానని లోకేశ్ ఇప్పటికే ప్రకటించారు. ఈనేపథ్యంలోనే 'కంగువా' ప్రమోషన్స్‌లో 'రోలెక్స్' మూవీ గురించి సూర్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో తాను నటించిన ఓ సినిమాతో దీనికి సంబంధం ఉంటుందన్నారు. '1986లో విడుదలైన 'విక్రమ్'తో 2022లో వచ్చిన 'విక్రమ్'కు ఏవిధంగా లింక్ ఉందో అదేవిధంగా 'రోలెక్స్'కూ నేను నటించిన ఒక సినిమాతో కనెక్షన్ ఉంటుంది' అని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆ సినిమా ఏమై ఉంటుందా? అని 'ఎక్స్' వేదికగా పలువురు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. సూర్య నటించిన తాజా చిత్రం 'కంగువా'. శివ దర్శకుడు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఇందులో సూర్య మూడు విభిన్న లుక్స్‌లో కనిపించనున్నారని సమాచారం. దిశాపటానీ కథానాయిక. బాబీ దేవోల్ కీలకపాత్ర పోషించారు. దాదాపు రూ.2000 కోట్లు వసూలుచేస్తుందని నిర్మాత ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ముంబయిలో వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు సూర్య. సినిమా విశేషాలు, కొత్త ప్రాజెక్ట్ వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగానే 'రోలెక్స్' గురించి మాట్లాడారు.లోకేశ్ కనగరాజ్ ప్రస్తుతం 'కూలీ' పనుల్లో బిజీగా ఉన్నారు. రజనీకాంత్ హీరోగా ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమా తర్వాత తాను ఎల్‌సీయూ హీరోలందరితో కలిసి అదిరిపోయే మూవీ చేయాలనుకుంటున్నానని ఇటీవల చెప్పారు. 'విక్రమ్'ని అద్భుతంగా పూర్తి చేసేందుకు 'రోలెక్స్' సీన్స్ క్రియేట్ చేశా. ఆ పాత్రకు వచ్చిన క్రేజ్ దృష్టిలోఉంచుకొని 'రోలెక్స్'పై ఒక స్టాండలోన్ మూవీ చేయాలనుకుంటున్నా. 'కూలీ' పూర్తి చేసిన తర్వాత, ఒఅజలోని హీరోలందరితో పీక్ ఎల్‌సీయూ మూవీ చేయనున్నా' అని తెలిపారు.



## అర్థం చేసుకునే.. ఓ మంచి భర్త కావలెను

### నటి శృతి హాసన్ తన పార్టనర్‌పై ఆసక్తికర పోస్ట్

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నటి శ్రుతిహాసన్ తన సినిమా అప్‌డేట్‌లతో పాటు వ్యక్తిగత విషయాలను పంచుకుంటుంటారు. సోషల్ మీడియాతో పాటు వరుస ఇంటర్వ్యూల్లోనూ సందడి చేస్తుంటారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తనకు కాబోయే భర్త ఎలా ఉండాలో చెప్పారు. ఆదర్శవంత మైన భాగస్వామి తన పార్ట్‌నర్‌తో సరదాగా ఉండాలన్నారు. ఎప్పుడూ జోక్స్ వేసి నవ్వించాలన్నారు. సృజనాత్మకంగా ఉండాలని ఇతరుల్లో స్ఫూర్తినింపే ఆలోచనలు కలిగిఉండాలన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇటీవల శ్రుతి తన బాయ్‌ఫ్రెండ్‌కు బ్రేకప్ చెప్పిన విషయం తెలిసిందే. 'మీరు సింగిలా.. రిలేషన్‌లో ఉన్నారా' అని ఓ నెటిజన్ అడగ్గా.. దానికి శ్రుతి సమాధానమిచ్చారు. 'నాకు ఈతరహా ప్రశ్నలు నచ్చవు. కానీ, చెబుతున్నాను. ఇప్పుడు నేను సింగిలే. రిలేషన్ కోసం ఎదురుచూస్తున్నా. ప్రస్తుతానికి పనిలో మునిగిపోయాను. జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నా' అని తెలిపారు. దిల్లీకి చెందిన ప్రముఖ డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో శ్రుతి హాసన్ ప్రేమలో ఉన్నట్లు నాలుగేళ్ల క్రితం ప్రకటించారు. ఇటీవల ఆయనతో బ్రేకప్ విషయాన్ని ధ్రువీకరిస్తూ పోస్ట్ పెట్టారు 'ఇదొక క్రేజీ ప్రయాణం. ఇందులో నాగురించి నేను ఎన్నో విషయాలు తెలుసుకున్నా. ఇతరుల గురించీ అర్థం చేసుకున్నా' అని పేర్కొన్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం శ్రుతి 'డకాయిట్'లో నటిస్తున్నారు. అడివిశేష్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. అలాగే రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రానున్న 'కూలీ'లోనూ నటిస్తున్నారు. అలాగే సూపర్‌హిట్ చిత్రం 'సలార్'కు కొనసాగింపుగా రానున్న 'సలార్ శౌర్యంగపర్వం'లో నటించనున్నారు. త్వరలో ఇది పట్టాలెక్కనుంది.



## విజయ్ దేవరకొండ తాజా చిత్రం కేరళలో షూటింగ్ పూర్తి

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'వీడీ 12' ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవల కేరళలో ఓ షెడ్యూల్ పూర్తయింది. దీనిని ఉద్దేశించి విజయ్ ఫ్యాన్స్ మీట్‌లో మాట్లాడారు. ప్రకృతి అందాల మధ్య షూట్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కేరళలో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలిపారు. ఈ చిత్రం తనకెంతో ప్రత్యేకమన్నారు. ఇది అందరి మనసులకు దగ్గరవుతుందని.. మంచి జ్ఞాపకాల్నిస్తుందన్నారు.'వీడీ 12' షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇటీవల దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలు లీక్ కాగా.. నిర్మాణ సంస్థ స్పందించింది. 'డియర్ రౌడీ ఫ్యాన్స్.. మీకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు టీమ్ ఎంతో కష్టపడుతోంది. 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. లీక్ అయిన ఫొటోను షేర్ చేయొద్దు' అని విజ్ఞప్తి చేసింది. ఇందులో విజయ్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. మళ్లీ రౌడీ హీరో విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని నిర్మాత ఓ సందర్భంలో అన్నారు. వచ్చే ఏడాది మార్చి28న ఈ సినిమా విడుదల కానుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రానున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. 'విధి పిలిచింది.. రక్తపాతం ఎదురుచూస్తోంది.. కొత్త రాజు ఉద్భవిస్తాడు' అంటూ టైటిల్ పోస్టర్‌తోనే ఆసక్తి పెంచిన ఈ చిత్రం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం కేరళలో విజయ్ ఫ్యాన్స్ మీట్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.




## రివాల్వర్ రీటా మిషన్ ఏంటో మరి..

### టీజర్‌తో క్యూరియాసిటీ పెంచుతోన్న కీర్తిసురేశ్ .. !

మహానటి సినిమాతో నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీగా నిలిచింది కీర్తి సురేశ్ ఓ వైపు గ్లామరస్ పాత్రలతో పాటు పర్ ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్ చేస్తూ ఎంటర్‌టైన్ చేస్తున్న ఈ భామ తాజాగా రివాల్వర్ రీటాగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రానికి జేకే చంద్రు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ టీజర్ (%=వజశీశ్రీజవతీ =ఙ్ఖ ుఙ్ఖంవతీ%)ను విడుదల చేశారు మేకర్స్. మేకర్స్ లాంచ్ చేసిన టీజర్.. రివాల్వర్ రీటాగా కీర్తి మార్క్ హ్యూమర్ టచ్‌తో యాక్షన్ పార్టుతో స్టన్నింగ్‌గా సాగుతుంది. టీజర్‌లో కీర్తి సురేశ్ మార్కెట్‌లో కూరగాయలు కొంటుండగా.. పాత అంబాసిడర్ కారులో ఉన్న దొంగలునుంచి ఆమెను చూస్తారు. కారులో కీర్తిసురేశ్ దగ్గరకు వచ్చి హ్యాండ్ బ్యాగ్‌ను లాక్కెళ్తారు. ఇంతకీ బ్యాగ్‌లో ఏముందోనని ఓపెన్ చేసి చూడగా.. రక్తపు మరకలతో ఉన్న కత్తితోపాటు కొంత నగదును కనిపిస్తుంది. ఇంతలోనే దొంగలున్న గోదాంకు కీర్తిసురేశ్ కూరగాయల బ్యాగ్‌తో వస్తుంది. ఇంతకీ మీరు రా ఏజెంటా అని కీర్తిసురేశ్‌ను దొంగలు అడిగితే.. కాదు అని చెప్తుంది. మధ్యలో కీర్తిసురేశ్ స్టైలిష్ యాక్షన్ పార్ట్ సీక్వెన్స్ ఉంటుంది. ఇంతలోనే రాధికా శరత్కుమార్ (తల్లి) కీర్తిసురేశ్‌కు ఫోన్ చేసి కూరగాయలతో త్వరగా రమ్మని చెప్తుంది. ఇంతకీ కీర్తిసురేశ్ రివాల్వర్ రీటాగా మారడానికి కారణమేమై ఉంటుంది.. రివాల్వర్ రీటా ఏదైనా మిషన్‌లో పాల్గొంటుందా.. ? అనేది సస్పెన్స్ లో పెడుతూ కట్ చేసిన టీజర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాధిక, అజయ్ ఘోష్, సునీల్, జాన్ విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com